జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ | ఆదివారం 3 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 90 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# ధర బాంబ్

## 5 రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తవ్వగానే భారం
## కేవలం ఐదు నెలల్లోనే రూ.1,513 అదనంగా పెంపు
## రూ.3,354కు చేరిన 19కిలోల వాణిజ్య సిలిండర్ ధర
## పెంచిన గ్యాస్ ధరలతో వ్యాపార, వాణిజ్య వర్గాల్లో ఆందోళన



**నిజామాబాద్**

దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఒకే సారి 19కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్‌పై రూ.994 పెంచింది. ఈ స్థాయిలో భారీగా ధర పెంచడంతో వ్యాపార, వాణిజ్య వర్గాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గడిచిన ఐదు నెలల్లో భారీగా వాణిజ్య సిలిండర్ఖు ధర పెంచారు. గృహ సిలిండర్‌పైనా మార్చి నెలలో రూ.60 పెంచి సామాన్యుల నడ్డి విరిచారు. తాజాగా కమర్షియల్ సిలిండర్ ధరను భారీగా పెంచి సామాన్యుల జీవితాలతో కేంద్రం ఆటలాడుతోంది. పశ్చిమాసియా యుద్ధంతో ఇండియాకు ఇబ్బంది లేదని ప్రచారం కేంద్రం ప్రచారం చేసుకుంటోంది. మోదీ దౌత్యనీతి గొప్పదంటూ చెప్పుకుంటున్నారు. మరోవైపు దొడ్డి దారిలో ధరలను పెంచి భయోత్పాన్ని సృష్టిస్తుండటం చర్చనీయాంశం అవుతోంది.

**5నెలల్లోనే రూ.1513 పెంపు...**

వాణిజ్య సిలిండర్ ధర గడిచిన ఆరు నెలల్లో దాదాపుగా రెట్టింపు అయ్యింది. 50శాతం మేర ధర పెరిగింది. డిసెంబర్ 2025లో వాణిజ్య సిలిండర్ 19కిలోల ధర రూ.1840 మాత్రమే ఉండేది. జనవరిలో రూ.112 పెంచారు. ఫిబ్రవరి రూ.49 భారం మోపారు. మార్చిలో రూ.144 చొప్పున అదనంగా వడ్డించారు. ఏప్రిల్‌లో ఆకస్మికంగా రూ.214 చొప్పున ధర పెంచి సామాన్యుల నడ్డి విరిచారు. మే 1న కార్మికుల దినోత్సవం రోజునే అత్యధికంగా రూ.994 పెంచడంతో రికార్డు స్థాయికి వాణిజ్య సిలిండర్ ధర చేరుకుంది. ఐదు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధర సరాసరి రూ.1513 పెరిగింది. గృహ సిలిండర్ 14.2కిలోల ధర ప్రస్తుతం రూ.988.50 పలుకుతోంది. మార్చిలో రూ.60 పెంచారు. ఫిబ్రవరిలో రూ. 928.50 ఉండగా పెరిగిన ధరలతో జనాలు సతమతం అవుతున్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గస్థాయి సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిశాఖల వారిగా ప్రగతి నివేదికలు వివరించిన అధికారులు వ్యవసాయ,ఉద్యానవన పంటలు, ఇందిరమ్మ ఇళ్లు,తదితర అంశాల పై నివేదిక లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ రూ. 3,78,43848 విలువ చేసే 378 మంది కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ రాష్ట్రంలో మహిళలకు ప్రభుత్వం పెద్దపీట పేద ప్రజలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే బృహత్తర కార్యక్రమం పంట మార్పిడితో భూసారం పెరుగుతుంది రైతులు వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు పాటించాలి పంట మార్పిడి ద్వారా రైతులకు మేలు ప్రాణహిత చేవెళ్ల 21 ప్యాకేజీ ప్రాజెక్టు 80% పూర్తి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభంతో ముందుకు గిరిజనుల పోడుభూముల సమస్యల పరిష్కారానికి కృషి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు కానీ సంక్షేమ ఫలాలు తెలంగాణలో అమలు కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీ అన్ని మతాల సమ్మేళనమే కాంగ్రెస్ రాజ్యాంగమే మాకు భగవద్గీత,ఖురాన్,బైబిల్ ఇందిరమ్మ రాజ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి

# హిందువులు కుటుంబ వ్యవస్థ, సంస్కృతిని కాపాడుకోవాలి



హిందువులు కుటుంబ వ్యవస్థను, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఇందూర్ విభాగ్ కళాశాల విద్యార్థి ప్రముఖ్ ఉల్లెంగ ముత్యం పేర్కొన్నారు. శనివారం రాత్రి రాజంపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన విరాట్ హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలం పరిధిలోని రాజంపేట, పొందూర్తి, శివాయిపల్లి, తలమడ్ల, పెద్దాయిపల్లి, బస్వానపల్లి, ఆరెపల్లి గ్రామాలకు చెందిన హిందువులను ఉద్దేశించి ప్రధాన వక్తలు ఉల్లెంగ ముత్యం, యజ్ఞం పవన్ కుమార్ శర్మ, మహిళ వక్త నంది కంటి శ్రీలత ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ---మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ వస్తున్న సంచార జాతుల వృత్తులు, కులాలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ ప్రబోధనపై అవగాహన కల్పిస్తూ, భారతీయ ఆధ్యాత్మిక దృష్టిలో కుటుంబమే తొలి అడుగు అని వివరించారు. ఆధునిక కాలంలో పెరుగుతున్న పరుగుల జీవనశైలి వల్ల కుటుంబాలు చిన్నవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదానం నిర్వహించారు.

# క్యాన్సర్ వ్యాధి బాధితుడికి సకాలంలో బి నెగిటివ్ రక్తం అందజేత

**27 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



**కామారెడ్డి ప్రతినిధి మే 02. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ధనావత్ మోహన్ లాల్ (70) కి బి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో అన్నారం తండాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ గౌడ్ 27 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గతంలో గర్భిణీ స్త్రీల కోసం,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికోసం, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని రక్తదాత శ్రీధర్ గౌడ్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్, అధ్యక్షులు జమీల్ అమ్మద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, జలిగామ శ్రీకాంత్ లు పాల్గొనడం జరిగింది.

# కామారెడ్డి ఎమ్మెల్యే పై పరువు నష్టం దావా

**కామారెడ్డి ప్రతినిధి మే 02. (ప్రజాజ్యోతి)** 17 ఫిబ్రవరి నెలలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కుమారుడు మహమ్మద్ ఇలియాస్ పై కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, మహమ్మద్ ఇలియాస్ పై రేప్ కేస్ ఉందని మీడియా సోషల్ మీడియాలో ఫేస్బుక్ లో తను మాట్లాడిన అనుచిత వాక్యాలపై మహమ్మద్ ఇలియాస్ ఎమ్మెల్యే ఎంపీ కి సంబంధించిన నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువు దావ కేసు దాఖలు చేయడం జరిగిందని హైకోర్టు న్యాయవాది సుమంత్ మీడియా సమావేశంలో శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వెల్లడించారు ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి హైకోర్టు న్యాయవాది సుమంత్ మాట్లాడుతూ మహమ్మద్ ఇలియాస్ పై చేసిన అనుచిత వాక్యాలపై ఎలాంటి ఆధారాలు లేవని న్యాయస్థానం పూర్వ పరిశీలించి నిర్ధారించడం జరిగిందని అతనిపైన ఎలాంటి



కేసులు కూడా లేవని స్పష్టం చేశారు అనుచిత వాక్యాలు చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పై న్యాయస్థానం నోటీసులు కూడా జారీ చేసి 356 బిఎన్ఎస్ సెక్షన్ కింద కేసులు నమోదు చేయడం జరిగిందని ఈనెల 20 తేదీన కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యే నాంపల్లి న్యా స్థానం ముందు హాజరు కావలసి ఉంటదని గుర్తు చేశారు ఆధారాలు లేకుండా మీడియాలో సోషల్ మీడియాలో ఫేస్ బుక్ లో వార్తలు వైరల్ చేయడంతో ఈ కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తోటి న్యాయవాదులు స్టీవెన్ రాజ్, గంగాధర్, సతీష్, పాల్గొన్నారు.

# హిందువులు కుటుంబ వ్యవస్థ, సంస్కృతిని కాపాడుకోవాలి





**రాజంపేట, మే 02 ( ప్రజా జ్యోతి)** హిందువులు కుటుంబ వ్యవస్థను, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఇందూర్ విభాగ్ కళాశాల విద్యార్థి ప్రముఖ్ ఉల్లెంగ ముత్యం పేర్కొన్నారు. శనివారం రాత్రి రాజంపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన విరాట్ హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలం పరిధిలోని రాజంపేట, పొందుర్తి, శివాయిపల్లి, తలమడ్ల, పెద్దాయిపల్లి, బస్వాపల్లి, ఆరెపల్లి గ్రామాలకు చెందిన హిందువులను ఉద్దేశించి ప్రధాన వక్తలు ఉల్లెంగ ముత్యం, యజ్ఞం పవన్ కుమార్ శర్మ, మహిళ వక్త నంది కంటి శ్రీలత ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ---మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ వస్తున్న సంచార జాతుల వృత్తులు, కులాలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ ప్రబోధనపై అవగాహన కల్పిస్తూ, భారతీయ ఆధ్యాత్మిక దృష్టిలో కుటుంబమే తొలి అడుగు అని వివరించారు. ఆధునిక కాలంలో పెరుగుతున్న పరుగుల జీవనశైలి వల్ల కుటుంబాలు చిన్నవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షుడు చిన్న సిద్ధరాములు, గౌరవ అధ్యక్షుడు బల్ల ఆంజనేయులు అనిల్, పెద్ద సిద్ధరాములు, ప్రధాన కార్యదర్శి గుర్రాల రమేష్, కోశాధికారి దగ్గరి నరేష్, పిట్ల శ్రీను, సుమన్ చారి, వంశి, నవీన్, గుర్రాల ప్రణయ్, వినయ్, నిర్వాహకులు బొర్ర రాజా గౌడ్, పటేల్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డి విద్యార్థుల ప్రతిభకు 500కు పైగా మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు సన్మానం

**కామారెడ్డి రూరల్ మే 2 ప్రజా జ్యోతి** గ్రామ ప్రజాప్రతినిధుల అభినందనలు కమారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గ్రామ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భీమయ్యాల లక్ష్మీ రాజు, ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజ గౌడ్, మాజీ సర్పంచ్ రామగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామానికి పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి విద్యే పునాది అని, చదువులో ప్రతిభ కనబరిచే వారికి ఎల్లప్పుడూ గ్రామ పంచాయతీ అండగా ఉంటుందని




పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజ గౌడ్ మాట్లాడుతూ, కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని, ఈ విజయాలు గ్రామంలోని ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల పట్టుదల సమానంగా కారణమని తెలిపారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. గ్రామంలో విద్యకు ఉన్న ప్రాధాన్యతను ప్రతిబింబించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకోగా, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## స్నిఫర్ జాగిలం “సింధు” కోసం ఆధునిక కెన్నెల్‌శ్రీ ప్రారంభం.

**మహబూబ్నగర్ :** జిల్లా పోలీస్ శాఖలో స్నిఫర్ జాగిలం “సింధు” కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఆధునిక కెన్నెల్ జిల్లా ఎస్పీ డి.జానకి, శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రు మాట్లాడుతూ, నేర నియంత్రణలో స్నిఫర్ జాగిలాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా పేలుడు పదార్థాల గుర్తింపు, అనుమానాస్పద వస్తువుల పరిశీలన వంటి సందర్భాల్లో జాగిలాలు పోలీసులకు ఎంతో సహాయపడుతున్నాయని తెలిపారు. “సింధు” ఇప్పటికే శిక్షణ పొందిన నైపుణ్యంతో భద్రతా చర్యల్లో కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. సింధు కోసం ఏర్పాటు చేసిన ఈ కెన్నెల్ ను ఆధునిక సదుపాయాలతో నిర్మించామని, ఇందులో శుభ్రత, సరైన గాలి ప్రవాహం, విశ్రాంతి కోసం అనుకూల వాతావరణం, తాగునీరు మరియు శిక్షణకు అవసరమైన వసతులు కల్పించినట్లు ఎస్పీ తెలిపారు.

## “సే నో టు డ్రగ్స్” ర్యాలీ

**హనుమకొండ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా “సే నో టు డ్రగ్స్ ” అంశంపై శనివారం ఉదయం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ హనుమకొండ అదాలత్ సర్కిల్ నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు సాగింది. ఈ ర్యాలీ ను వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ ఛాహాత్ బాజ్పాయ్ జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డిడబ్ల్యూఓ విశ్వజ పోలీస్, ఎక్సైజ్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఈగల్ టీం, ఆశా వర్కర్లు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన చేపట్టాలి

**మండల ప్రత్యేక అధికారి(డిఎల్పిఓ) సురేందర్**

**నాగిరెడ్డిపేట్,మే2(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి(డిఎల్పిఓ) సురేందర్ అన్నారు.శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇండ్లను ఆయన పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని,నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణం చేపట్టాలని గుత్తేదారులకు ఆదేశించారు. నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు.పోచారం గ్రామంలోని 16 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,16 ఇంటి నిర్మాణంలో ఉన్నట్లు ఆయన తెలిపారు.అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరిగి మురికి కాలువలు,తాగునీటి సరఫరా నిర్వహణను పరిశీలించారు.ఎండ తీవ్రతలు ఎక్కువ ఉన్నందున గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలోగ్రామా సర్పంచ్ సంజీవులు,పంచాయితీ కార్యదర్శి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్,తదితరులున్నారు.



## ఇంటర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

**నాగిరెడ్డిపేట్,మే2(ప్రజాజ్యోతి):** ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాఘవపల్లి గ్రామానికి చెందిన స్వాతి ఉత్తమ ప్రతిభ కనబరిచి 988 మార్కులతో రాష్ట్రంలో 9వ ర్యాంకు సాధించిన శనివారం గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామా సర్పంచ్ నార్ల గంగామణి సంగయ్య శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామా ఉపసర్పంచ్ చెన్నం సురయ్య,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సకాల జనులందరికి సంక్షేమ పథకాలు

**ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలను పరిష్కరించాలి.**





**కామారెడ్డి ప్రతినిధి మే 02. (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కామారెడ్డి నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హాజరుయారు. ఈ సందర్బంగా నియోజకవర్గంలో ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు లబ్దిదారుల వివరాలు అధికారులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఆర్డిఓ గిరి, మున్సిపాల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు లక్ష్మి, రాజు, నియోజకవర్గ సర్పంచులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లోప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం



**నాగిరెడ్డిపేట్,మే2(ప్రజాజ్యోతి):** ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాఘవపల్లి గ్రామానికి చెందిన స్వాతి ఉత్తమ ప్రతిభ కనబరిచి 988 మార్కులతో రాష్ట్రంలో 9వ ర్యాంకు సాధించిన శనివారం గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామా సర్పంచ్ నార్ల గంగామణి మల్లేష్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామా ఉపసర్పంచ్ చెన్నం సురయ్య,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేపల్లి గ్రామంలో 16 సీసీ కెమెరాల ప్రారంభం

**భద్రతకు గ్రామస్తుల ముందడుగు**





**కామారెడ్డి ప్రతినిధి మే 02. (ప్రజాజ్యోతి)** పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్ , మాచారెడ్డి ఎస్ఐ అనిల్, మాచారెడ్డి పోలీస్ సిబ్బంది కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ, “ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం” అని పేర్కొన్నారు. గ్రామాల్లో భద్రతను పెంపొందించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపారు. మాచారెడ్డి పాల్వంచ మండలాల ప్రజలు తమ గ్రామాల్లో ఈ విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతి సెక్రటరీ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**రామారెడ్డి మే 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో నూతనంగా గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ కార్యక్రమం లో భాగంగా ఆలయానికి విరాళంగా భూపతి శ్రీనివాస్ 5116/- రుద్రబోయిన పెంటయ్య 5016/- ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు తమ వంతు సహకారంగా విరాళం గంగపుత్ర ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పిప్పరి లింబాద్రి, నామాల రవి, వారి కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.



# కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో భద్రతా అవగాహన కార్యక్రమం




**కామారెడ్డి ప్రతినిధి మే 2 ప్రజా జ్యోతి** వేసవి ప్రయాణాల్లో అప్రమత్తతే రక్షణ ప్రయాణికులకు పోలీసుల సూచనలు

కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో శనివారం తేది 02-05-2026న ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎమ్ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో వేసవి కాలంలో రైల్వే ప్రయాణాలు చేసే ప్రజలకు భద్రతా సూచనలు విస్తృతంగా వివరించారు.

ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ రైళ్లలో ప్రయాణించే సమయంలో దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సెల్‌ఫోన్లు, నగదు, ఆభరణాలు వంటి విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా ఉంచరాదని హెచ్చరించారు. ప్రయాణికుల బ్యాంకు వో టీ పి లు, ఏ టి ఎమ్ వివరాలు, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. అపరిచితుల మాటలు నమ్మకూడదని, వారి నుండి ఆహారం లేదా పానీయాలు స్వీకరించవద్దని తెలియజేశారు. అత్యవసర పరిస్థితులు, అనుమానాస్పద వ్యక్తులు లేదా ప్రమాదకర సంఘటనలు గమనించిన వెంటనే డైల్ 100 కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్స్ రామంచ తిరుపతి, శేషరావు, పీసీలు ప్రభాకర్, సాయిలు మాటలు--పాటల రూపంలో నిర్వహించి ప్రయాణికులకు చైతన్యం కల్పించారు. వారి ప్రదర్శనలు ప్రయాణికులను ఆకట్టుకుని, సందేశాన్ని సులభంగా అందించాయి. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రైల్వే స్టేషన్ మాస్టర్ వి సత్యం రైల్వే సిబ్బంది, వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తున్న ప్రయాణికులు, స్థానిక ప్రజలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల భద్రత కోసం పోలీసులు చేపడుతున్న ఈ అవగాహన కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని, ప్రయాణికులు కూడా బాధ్యతగా వ్యవహరించి భద్రతా నియమాలను పాటించాలని అధికారులు కోరారు.

# లేబర్ కార్డుల కోసం ప్రత్యేక డ్రైవ్




అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి -కమ్రోద్దీన్

**గాంధారి, మే 02(ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో లేబర్ కార్డుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి కమ్రోద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కార్మికుడు లేబర్ కార్డు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లేబర్ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే బీమా, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. మండలంలోని హరాలే గార్డెన్స్‌లో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులకు అవగాహన కల్పించారు. కొత్త లేబర్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడంతో పాటు, గడువు ముగిసిన కార్డులను పునరుద్ధరించారు. సర్పంచ్ మమ్మాయి రేణుక-సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి లేబర్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్, యూనియన్ నాయకులు ఖలీల్, తూర్పు సంతోష్, మేస్త్రి యూనియన్ ప్రతినిధులు, మీసేవ నిర్వాహకులు బల్వంత్ రావ్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఐకెపి



ప్రజా జ్యోతి
వార్తకు
స్పందన



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మే. 2** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎల్లారెడ్డి పల్లె రైతులు తమ వరి ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డెక్కిన విషయం తెలిసిందే. ఈ సమస్యను నిన్నటి రోజు "ప్రజా జ్యోతి" పత్రికలో ప్రముఖంగా ప్రచురించారు. ఈ వార్తకు స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. దీంతో ఎల్లారెడ్డి పల్లె వద్ద ఐకెపి సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తూకం వేసి నమోదు చేయడం, తగిన విధంగా కొనుగోలు చేయడం వంటి చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పరిణామంతో రైతులు కొంత ఊరట చెందారు. కొంతకాలంగా తమ ధాన్యం నిల్వలో ఉండిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు, ఇప్పుడు కొనుగోలు ప్రారంభమవడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియాకు వెంటనే స్పందించిన అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# వన్నెల్ బి ఉపాధి హామీ కూలిపనుల్లో అవకాతకాలు



ప్రజా జ్యోతి, బాల్కొండ: బాల్కొండ మండలం వన్నెల్.బి గ్రామంలో శుక్రవారం రోజు ఉపాధి హామీ కూలీలకు అందని మంచినీరు ఎండలో కూలి పని చేస్తున్న కూలీలు అధికారులు టెంటు కావాలని అడిగినా కానీ పట్టించుకోని అధికారులు ఇలా ఎన్నో సమస్యలతో ఉన్నారని, పైగా ఉపాధి హామీ పనుల్లో ఒకరి పేరు మీద మరొకరు పనిచేయడం,తక్కువ మంది పనిచేస్తే,ఎక్కువమంది ఫోటో క్యాప్స్ చేయడం ఇలాంటి మరెన్నో సమస్యలు గురించి తెలుస్తున్న మండల అధికారులకు చీమ కుట్టినట్లు లేదు.ప్రజా పాలన లో కూడా ప్రస్తావన గత నెల 16 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా సభలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి ఉశీదని వన్నెల్ కు చెందిన రామనాథశీ సభ దృష్టికి తెచ్చారు.ఉపాధి హామీ కూలీలను పనీ చేసి స్థలానికి పిలు పించుకోని నేషనల్ మొబైల్ మానిటటింగ్ సిస్టమ్ (ఎన్. ఏం. ఏం. ఎస్ )యాప్ ద్వారా 10 నిముషాలు ఫోటోలు దిగి కూలీలని ఆటోలలో ఇంటికి పంపిస్తు న్నారని పనులు మాత్రం జరగటం లేదని గత ఆరు నెలల క్రితం ప్రారంభించిన చిన్న పనీ కూడా పూర్తి కాలేదని బాల్కొండ ఉప సర్పంచ్ గాండ్ల రాజేందర్ సభ దృష్టికి తెచ్చారు.

**కొత్త కూలిలకు చోటు లేదు**

గత 20 సంవత్సరాల నుండి ఉపాధి హామీ కూలీలుగా చేరేందుకు ఉత్సాహండున్న ఉపాధి హామీ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త వారికి అవకాశం లేదని చెప్పుతు న్నారని నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఆరోపించారు.గత 20 సంవత్సరాలనుండి ఉన్న కూలీలే నేటికీ ఉపాధి కూలీలుగా పనీ చేస్తున్నారని,ఒకవేళ కొత్త వారిని తీసుకుంటే మా గుర్తు ఎక్కడ బయట పడుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ నుండి మండల ఏ. పి. ఓ లకు భయం పుడు తుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేద ప్రజలకు పని కల్పించ డానికి వచ్చిన చట్టం.ఈ చట్టాన్ని కొందరు దుర్వినియోగం చేస్తు న్నారని మండలంలోని తదితర గ్రామాలలో ఉపాధిహామీ పనులు చేయకుండానే ఐరిష్ ఫోటోలు తీసుకొని వారానికి 300 రూపాయలు తీసుకొని ఉపాధి హామీ పనులు చేయకపోయినా మాకు డబ్బులు ఇస్తే మేము అంతా చూసుకుంటా మని ఫీల్డ్ అసిస్టెంట్స్ నుండి మండల ఏ.పీ.ఓ ఇదే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు,రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసుకోవడం పనులు చేయకుండానే పని జరిగినట్టుగా నమోదు చేస్తు న్నారు.ఈ అవినీతి ఫీల్డ్ అసిస్టెంట్ నుండి జిల్లా పి. డి. డి. ఆర్. డి.ఏ అధికారికి తెలిసిన ఏమి తెలియనట్లు వ్యవహారిస్తు న్నారని వారు ఆరోపించారు.**ఖిల్లాలో ముల్ల పొదలు తీయడం లేదు** 1059 లో ఏర్పడ్డా అల్లా కొండ ఖిల్లాలో పురాతన కట్టడాల చుట్టూ ముల్ల పొదలు చేరుకొని ఉన్నాయని వీటిని ఉపాధి కూలిలతో తొలగించాలని అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి వారూ ఎంతోకాలంగా కోరుచున్న ఉపాధి అధికారులు పట్టించు కోవడం లేదని ఆరోపనలు ఉన్నాయి. పైగా ఖిల్లా లో ఉపాధి కూలిలతో పనులు చేపట్టాలని ఉన్నత అధికారులు చెప్పిన కూడా మండల ఏ. పి. ఓ పట్టించు కోవడం లేదని, ఊరి బయట ఏమాత్రం ప్రజలకు ఉపయోగం లేని పనులు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## గ్రామంలో ఐస్ క్రీం బండ్లకు నో ఎంట్రీ




ఊళ్లోకి వస్తే రూ.5వేలు జరిమానా

**నాగిరెడ్డిపేట్,మే2(ప్రజాజ్యోతి):** తమ ఊళ్లోకి ఐస్‌క్రీం బండ్లు రాకూడదంటూ నాగిరెడ్డిపేట్ మండలంలోని పల్లెబొగుడ తండా గ్రామస్థులు నిషేధం విధించారు.శనివారం గ్రామ సర్పంచ్ పార్వతి శంకర్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామా శివారులో గ్రామంలోకి ఐస్ క్రీం బండ్ల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు.దీన్ని ఉల్లంఘిస్తే రూ.5 వేల జరిమానా విధిస్తామని గ్రామా సర్పంచ్ తెలిపారు.కొందరు సొంతంగా ఐస్‌క్రీం తయారు చేసి, బండ్లలో తీసుకొచ్చి అమ్మకాలు చేస్తుండటంతో.. వాటిని తిన్న చిన్నారులకు దంత, జీర్ణపరమైన సమస్యలు వస్తున్నాయనే భయంతో నిషేధం విధించామని,వాటిలో ఏ పదార్థాలు, రసాయనాలు కలుపుతున్నారో తమకు తెలియదని, పిల్లల ఆరోగ్యం కోసం గ్రామ పెద్దలు వారం క్రితం ఈ నిర్ణయం తీసుకున్నారని గ్రామా సర్పంచ్ తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



**రామారెడ్డి మే 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ముదిరాజ్ కులదైవం పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం స్థానిక ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు సొంత డబ్బులు 2 లక్షల రూపాయలు, మరియు 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు వేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పందుల గోపి ఉపాధ్యక్షుడు చాత్ర బోయిన (పటేల్) సాయిలు కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు రంగు రవీందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అమ్ముల పశుపతి, కాలభైరవ స్వామి డైరెక్టర్ తూర్పు రాజు, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్,14 వార్డ్ మెంబర్ జెసిబి శేఖర్, గుర్జకుంట స్వామి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## క్యాసం పల్లి తండా గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కామారెడ్డి రూరల్ 2 మే ప్రజా జ్యోతి**

రైతులకు మద్దతు ధర మధ్యవర్తుల బారినుంచి ఉపశమనం

కామారెడ్డి మండల పరిధిలోని క్యాసం పల్లి తండా గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యాన్ని సరైన మద్దతు ధరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవడం ద్వారా నష్టపోకుండా ఉండగలరని తెలిపారు. మధ్యవర్తుల చేతిలో మోసపోకుండా రైతులు నేరుగా కేంద్రానికి వడ్లు తీసుకురావాలని సూచించారు. గ్రామీణ రైతుల ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయ రంగ పురోగతికి ప్రభుత్వం చేపడుతున్న పథకాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు తూకం, రవాణా, నిల్వ తదితర ప్రక్రియలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడం రైతులకు ఎంతో ఉపయోగకరమని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, రైతు బంధు కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం పట్ల గ్రామ ప్రజలు, రైతులు సర్పంచ్ భూక్య శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

## ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందిన రామకృష్ణయ్య

నిజాయితీతో కూడిన సేవలే గుర్తింపు



**సదాశివనగర్, మే 02 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న యన్. రామకృష్ణయ్య. కు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐగా) పదోన్నతి లభించింది. అని ఎస్సై పుష్పరాజ్. అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పరాజ్. మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర చేతుల మీదుగా ఆయన పదోన్నతి స్వీకరించారు. ఏఎస్ఐగా పదోన్నతి స్వీకరించిన రామకృష్ణయ్య. తన సేవా కాలంలో క్రమశిక్షణ నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారు ఆయనకు ఈ పదోన్నతి రావడం ఆయన కృషికి తగిన గుర్తింపుగా భావించబడుతుంది అన్నారు.

## కిషోర్ బాలికల సమావేశం నిర్వహణ



సదాశివనగర్, మే 02 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో స్నేహ కార్యక్రమంలో భాగంగా కిషోర్ బాలికల సంఘంలో వారికి సమ్మర్ క్యాంప్ లో 40 రోజుల కార్యక్రమం పై వివరించడం జరిగింది మే 2 నుండి జూన్ 10 వరకు కార్యక్రమం కొనసాగుతుందని ఏపీ ఎం ప్రసాద్. తెలియజేశారు. మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో జరిగిన సమావేశంలో సీసీలు వివో పాలకవర్గ సభ్యులు ఈఓఏలు ఆశా వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కేంద్ర అధికారులకు విన్నతి చేసిన బాల్కొండ సర్పంచ్



**ప్రజా జ్యోతి, బాల్కొండ :** శనివారం రోజు హైదరాబాద్‌లో ఆత్మనిర్భర్ పంచాయతీ కార్యక్రమంపై అవగాహన సదస్సులో నిజామాబాదు జిల్లా బాల్కొండ మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ గాండ్ల రాజేష్ పాల్గొన్నారు.ఇందుకు వివరాలు ఇలా ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం మొదటగా తెలంగాణలోని సొంతగా నిధులు సమకూర్చు కుంటున్న గ్రామపంచాయతీలను గుర్తించి మరిన్ని కొత్త ఆలోచనతో మీ గ్రామానికి ఆదాయాన్ని సమకూర్చే ఆలోచనలను వారికి తెలియజేయండి అని కోరగా బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అధికారులకు గ్రామ అభివృద్ధి కి స్వతహాశీగా ఎలా నిధులు సమాకుర్చుకోవాలో ఇందుకు కేంద్రం ఏవిధంగా సహాయం చెయ్యాలో వివరించడంతో సమావేశశీలో సర్పంచులతో పాటు అధికారులు స్పందిశీచడం జరిగింది.వెంటనే సభ వేదికపై ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉన్నత అధికారి గ్రామీణ మంత్రిత్వ శాఖ అధికారి వివేక్ భరద్వాజ్ ఐ. ఏ. ఎస్, స్పందించి,సర్పంచ్ ఆలోచన విధానాన్ని మేచ్చుకున్నారు.ఇదే వేదికపై తెలంగాణ పంచాయతీ రాజ్ ప్రత్యేక కార్యదర్శి ఏం.దాన కిషోర్,మరియు పంచాయతీ రాజ్ కమిషనర్ డి. దివ్య,తో పాటు నాబార్డ్ డిప్యూటీ డైరెక్టర్ అజయ్ కుమార్ సూద్, బాల్కొండ సర్పంచ్ వివరించిన విధానాన్ని మేచ్చుకున్నారు.

## ఆహ్వాన పత్రం అందజేసిన గ్రామస్తులు



**సదాశివనగర్, మే 02 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం తుక్కోజి వాడి గ్రామంలో కృష్ణ మందిర్ గజ స్థంభం ఏర్పాటు కార్యక్రమానికి హాజరుకావాలని మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు. కు తుక్కోజి వాడి గ్రామస్తులు ఆహ్వాన పత్రం అందజేశారు. గజస్తంభం ఏర్పాటు కార్యక్రమం ఈ నెల 05 గజస్తంభన ఏర్పాటు కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రమేష్ రావు. కాంతారావు. ప్రభాకర్ రావు. తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు రూలర్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి







**నిజామాబాదు రూలర్ ( ప్రజా జ్యోతి )మే 2**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గస్థాయి సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిశాఖల వారిగా ప్రగతి నివేదికలు వివరించిన అధికారులు వ్యవసాయ,ఉద్యానవన పంటలు, ఇందిరమ్మ ఇళ్లు,తదితర అంశాల పై నివేదిక లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ రూ. 3,78,43848 విలువ చేసే 378 మంది కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ రాష్ట్రంలో మహిళలకు ప్రభుత్వం పెద్దపీట పేద ప్రజలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే బృహత్తర కార్యక్రమం పంట మార్పిడితో భూసారం పెరుగుతుంది రైతులు వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు పాటించాలి పంట మార్పిడి ద్వారా రైతులకు మేలు ప్రాణహిత చేవెళ్ల 21 ప్యాకేజీ ప్రాజెక్టు 80% పూర్తి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభంతో ముందుకు గిరిజనుల పొడుభూముల సమస్యల పరిష్కారానికి కృషి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు కానీ సంక్షేమ ఫలాలు తెలంగాణలో అమలు కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీ అన్ని మతాల సమ్మేళనమే కాంగ్రెస్ రాజ్యాంగమే మాకు భగవద్గీత,ఖురాన్,బైబిల్

ఇందిరమ్మ రాజ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యాచరణలో భాగంగా శనివారం నియోజకవర్గస్థాయి సమావేశాన్ని డిచ్ పల్లి + కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారిగా వ్యవసాయ,ఉద్యానవన పంటలు , ఇందిరమ్మ ఇళ్ల సరళి, విద్యా అభివృద్ధి, మహాలక్ష్మి పథకం,గృహజ్యోతి , శిశు సంక్షేమశాఖ, పౌరసరఫరా శాఖ, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం , ఆరోగ్యశాఖ కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతరత్రా అభివృద్ధి పనులను గురించి సంబంధిత అధికారులు తమ తమ ప్రగతి నివేదికను సభావేదికగా చదివి వినిపించారు. మరోవైపు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో లబ్ధిపొందిన పలువురు లబ్ధిదారులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఇందులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గృహజ్యోతి, రేషన్ కార్డు,జీరో వడ్డీ రుణాలు, ఉచిత విద్యుత్ ద్వారా లబ్దిపొందిన లబ్ధిదారులు ఉన్నారు.

**లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన రూ. 3,78,43,848 విలువ చేసే 378 మంది కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఇందులో నిజామాబాద్ రూరల్: 65, డిచ్ పల్లి : 108, ఇందల్వాయి: 32, మోపాల్: 61, జక్రాన్ పల్లి: 29, సిరికొండ: 30, ధర్పల్లి: 54, లబ్ధిదారులు ఉన్నారు. పిపిసి గ్రామ సంఘాలకు,మహిళా సమాఖ్య మార్కెటింగ్ కమిషన్ కు రూ.2,59,98,556 విలువ చేసే చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ... రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షించి ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేసేందుకు వడ్డీలేని రుణాలు అందించడం జరుగుతుందన్నారు. విద్యాభివృద్ధిలో భాగంగా రూరల్ నియోజకవర్గంలో ధర్పల్లి లో తెలంగాణ పబ్లిక్ స్కూల్, మల్కాపూర్(ఏ) లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ విశ్వవిద్యాలయం మంజూరు ఇలా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో విద్యకు ఎక్కడ కూడా కొదవలేదన్నారు. ఇటీవల విడుదల కాబడిన పదో తరగతి ఫలితాల్లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో 60 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయమన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు తొలి ప్రాధాన్యతను ఇస్తూ..మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ..వారి సంక్షేమార్థం వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలు అన్ని కూడా మహిళల పేరిటే ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ పార్టీ. ఎన్నో త్యాగాలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం దశలవారీగా అన్ని అమలు చేస్తున్నామని.. ఇప్పుడు రెండేళ్లు పూర్తి చేసుకుంటున్నామన్న ఎమ్మెల్యే రానున్న మూడేళ్లలో మరిన్ని సంక్షేమ ఫలాలు అమలుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి..రానున్న మూడేళ్లలో అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మూడేళ్ల అనంతరం కూడా రానుంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా నిజామాబాద్ జిలాల్లోనే రికార్డుస్థాయిలో వడ్లు పండించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 3 లక్షల పైచిలుకు మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని మరో 5 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఇదిలా ఉంటే వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు పంట మార్పిడి అనుసరించాలని దాని ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని పేర్కొన్నారు.పంట మార్పిడితో భూసారం పెరుగుతుందని అవగాహన కల్పించారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని రైతులు పంటలు పండించాలని దాని ద్వారా రైతులు లాభాలు ఆర్జించవచ్చని ఆయన అన్నారు.

అదేవిధంగా రైతులకు సాగునీరు అందించేందుకు ప్రాణహిత చేవెళ్ల 21 ప్యాకేజీ ప్రాజెక్టు 80% పూర్తి కావస్తుందని త్వరలోనే సాగునీరు అందిస్తామని చెప్పారు. అటు గిరిజనులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పొడుభూముల సమస్యలను సైతం త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నియోజకవర్గ నాయకులు పార్టీ పెద్దలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సభావేదిగా సందడిగా మారింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాని, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు మునిపెల్లి సాయిరెడ్డి, పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, బాగారెడ్డి, డివిజన్ నంబర్ 1 కార్పొరేటర్ అగ్గు భోజన్న,రాంచందర్ గౌడ్,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, ఆర్మూర్ బాల్ రాజు, చిన్నారెడ్డి, మోపాల్ సాయిరెడ్డి, బకారం రవి, ఆయా మండలాల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వాసు,శ్రీనివాస్,చందర్ నాయక్, జలందర్ రెడ్డి , మోహన్, పార్టీ నాయకులు హన్మండ్లు, ధర్మాగౌడ్, నరేందర్ రెడ్డి, సురేందర్, శ్యామ్ సన్, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐకేపీ పీపీసీ సెంటర్ పరిశీలన



**వారం రోజుల్లో పూర్తి చేయాలి- డీఆర్‌డీఓ సురేందర్**

**గాంధారి, మే 02 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం గండివేట్ గ్రామంలో శనివారం ఐకేపీ పీపీసీ సెంటర్‌ను డీఆర్‌డీఓ సురేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీఎం మార్కెటింగ్ అధికారులతో కలిసి రైతులతో మాట్లాడి సెంటర్ పనుల పురోగతిపై ఆరా తీశారు.రైతులకు అవసరమైన మార్కెటింగ్ సదుపాయాలు, హమాలీ సమస్యలపై వివరాలు తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రేపటి నుంచే కొనుగోలు (కాట) ప్రక్రియ ప్రారంభించి, వారం రోజుల్లో సెంటర్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెంటర్ నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం సందర్శించిన మాజీ ఎంపీపీ



**రామారెడ్డి మే 02 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని మోషంపూర్, పోసానిపేట గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల ను సందర్శించడం జరిగింది. రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు. రైతుల సమస్యలను గుర్తించి ఐకేపీ సెంటర్లు సరిగా నిర్వహించబడటం లేదు.గ్రామాల్లో హమాలీల కొరత తీవ్రంగా ఉంది.వడ్ల బస్తాలు సరిపడా అందుబాటులో లేవు.తూకం వేయడంలో జాప్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు వెంటనే తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేసి, సేకరించిన వడ్లను రైస్ మిల్లులకు తరలించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రేమ పెళ్లి యువతీ ఆత్మ హత్యలి

**ప్రజా జ్యోతి, బాల్కొండ:** నాతో పెళ్లి చేసుకుంటానని కొన్నేలు ప్రేమాయణం సాగించి ప్రియుడికి ఇది వరకే పెళ్లి అయిందని తెలిసి ప్రియుడు తనకు మోసం చేసారని నాకు న్యాయం చేయ్యాలని ఏకంగా పాత పోలీస్ స్టేషన్ భవనం పై దూకిన సంఘటన బాల్కొండ లో జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.బాల్కొండకు చెందిన భాశెట్టి సాయికుమార్ తో 20 సంవత్సరాల యువతీ కొంత కాలంగా ప్రేమా యానశీ సాగించారని కానీ భాశెట్టి సాయికుమార్ ఇదీ వరకే పెళ్లి అయిందని తెలిసి ప్రియురాలు కలత చెంది నాకు న్యాయం చేయాలనీ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎవరికి తెలియకుండానే కొద్దీ దూరంలో పాత పోలీస్ భవనం పైకి ఎక్కి కిందకు దూకేయడంతో ప్రాణాపాయం తప్పింది.వేణు వెంటనే ఆమెను ఆసుపత్రిలో చేర్చారు.

## కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉపాధ్యాయులకు సన్మానంలి





**సిరికొండ( ప్రజా జ్యోతి )మే 2** కొండాపూర్ గ్రామంలో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి కొండాపూర్ గ్రామ సర్పంచులు నీరటి మానస శ్రీధర్, భూక్యా మంజుల సంతోష్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ముందంజలో ఉండాలని ఈ సంవత్సరం కాకుండా ప్రతి సంవత్సరం పదవ తరగతిలో100% శాతం ఉత్తీర్ణత తీసుకురావాలని కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల పేరును నిలబెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగుల రాజేశ్వర గౌడ్,కొండాపూర్ గెజిటెడ్ హెచ్ఎం లాల్ సింగ్ ఉపాధ్యాయులు వార్డు సభ్యులు వీడీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, నల్ల బుచ్చన్న, గౌస్ ఉద్దీన్ రాంచందర్,చంద్రయ్య, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**నేల పరీక్ష చేయించాలి**

**యూరియా వినియోగం తగ్గించాలి**



**వేల్పూర్ ( ప్రజా జ్యోతి )మే 2**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా వేల్పూర్ మండల కేంద్రంలోని రామన్నపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం యందు ప్రాంతీయ చెరుకు మరియు వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో అవగాహనా కార్యక్రమం ను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎం. సాయి చరణ్, కీటక శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులందరు తప్పనిసరిగా నేల పరీక్షలు చేయించుకోవాలని, అవసరం మేరకే యూరియా వినియోగించి పంట సాగు ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. యూరియా అధిక వాడకం వల్ల పంటలలో రసం పీల్చే పురుగులు, వరి లో సుడి దోమ, బాక్టీరియా ఎండాకు తెగులు ఉధృతి అధికమవుతుందని తెలిపారు. పొలం లో కాండం తొలుచు పురుగు యొక్క ఉధృతి ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు మాత్రమే రసాయన మందులు వినియోగించాలని, చీడ పీడల నుండి రక్షించడం కోసం కేవలం రసాయన మందుల్ని విచక్షణారహితంగా పిచికారి చేయకుండా సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. బి. రాజు, వ్యవసాయ అధికారి, పంట కి సాగు నీరు అవసరం మేరకు అందించాలని, రైతులు సేంద్రియ పద్ధతులను ఉపయోగించి ఆరోగ్యకరమైన దిగుబడులను పొందవచ్చని తెలిపారు. బి. రాజు ఉద్యాన అధికారి, ఆయిల్ పామ్ సాగు అవశ్యకత ను, అధిక రసాయనాల వాడకం ద్వారా కలిగే ఆరోగ్య సమస్యల ను గురించి మరియు ఉద్యాన శాఖ అందిస్తున్న పలు పథకాలను గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్. వైష్ణవ్, వ్యవసాయ అధికారి, షబ్బీర్ డ యు. ప్రశాంత్, విస్తరణ అధికారులు, బి. నవీన్- సర్పంచ్, శ్రీనివాస్- రెడ్డీస్ ఫౌండేషన్, శోభన్ రెడ్డి, కోఆపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ మరియు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సభ. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి కలెక్టర్. ఇలా త్రిపాటి.



**ప్రజా జ్యోతి. బోధన్ మే 2...** నిజామా బాద్ జిల్లా బోధన్ మండలంలోని అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరినప్పుడే సత్వర ప్రగతి సాధ్యమని నిజామాబాద్ జిల్లా.కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. బోధనలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సభలో ఆమె మాట్లాడుతూ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు మహాలక్ష్మి వంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సెల్ఫ్ ఫోటో కెప్టెన్ ద్వారా పనులు ప్రోగ్రతిని అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలకు రూపాయలు 3. 80 కోట్లు కమిషన్ చెక్కును అంగన్వాడీలకు సెల్ఫోన్లను పంపిణీ చేయడంతో పాటు బడిబడ్డ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ మరియు తమ సిబ్బంది. బోధన్ మండల తాసిల్దార్ విటల్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) మే.** 2 ఇందల్వాయి మండల కేంద్రంలోని పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమల్లో భాగంగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బాలయ్య ఆర్ ఐ కిషన్ సంబంధిత సిబ్బంది పాల్గొని మండల పరిధిలోని మొత్తం 31 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం కింద చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్రం పేద ప్రజల కొరకు ఎప్పుడు ఆలోచిస్తూనే ఉంటుందని మరోవైపు రైతులకు అండదండగా నిలుస్తుందని పింఛన్లు ఇందిరమ్మ ఇల్లు లాంటి మన ప్రభుత్వం చేసే పనులు చూసి ఓర్వలేక కొందరు పనిగట్టుకుని దుమ్మెత్తి పోస్తున్నారని ఆయన వాపోయారు పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సహకరిస్తూనే ఉంటుందని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ బాలయ్య సహేందర్ దశరథ్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఉమ్మడి రంగారెడ్డి బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ భేటీ

**హైదరాబాద్ :** నంది నగర్ నివాసంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పార్టీ బలోపేతం, రానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీల నిర్మాణం వంటి అంశాలపై చర్చ జరిగింది. తోపాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో (పంచాయతీ, మున్సిపల్) మంచి విజయాలు నమోదు చేసిన పార్టీ నేతలకు అయన అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తం కావాలన్న కేటీఆర్ సూచించారు.

## ఇవానా జువెల్స్ ప్రారంభం

**హైదరాబాద్ :** బంగారం వజ్రాభరణాల కలెక్షన్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని విక్కీ ఫ్లో చైర్ పర్సన్ శ్రీధర్ రెడ్డి అన్నారు హైదరాబాద్ సోమాజిగూడ రాజ్ భవన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇవానా జువెల్స్ షోరూమ్ ను నిర్వహణకులతో కలిసి ఆమె లాంచ్ చేశారు. ల్యాబ్-గ్రోన్ డైమండ్ జువెలరీకి ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని హైదరాబాదులో కొత్తగా మరో షో రూమ్ లో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రధాన నగరాల్లో ఔట్లెట్లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. సూరత్కు చెందిన ప్రపంచ స్థాయి తయారీ నైపుణ్యమే పునాదిగా ఇవానా జువెల్స్ వారసత్వ హస్తకళకు, ఆధునిక సాంకేతికతకు మధ్య ఉన్న అంతరాన్ని విజయవంతంగా భర్తీ చేస్తుందని ఇవానా జువెల్స్ వ్యవస్థాపక సభ్యుడు యోగిత్ జిందాల్ పేర్కొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు.

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**హనుమకొండ :** మెడికల్ విద్యకు సంబంధించి రేపు జరిగే నీట్ ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్)అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 11 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 04,వరంగల్ 02, కాజీపేట 3,జనగామ 2 వున్నాయి ) రేపు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.

## వడదెబ్బపై అవగాహన శిబిరం

**హుజూర్ నగర్ :** లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని హుజూర్నగర్-1 సబ్ సెంటర్ , గోవిందాపురంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ చందన్ మరియు హెల్త్ అసిస్టెంట్ కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుతారి మరియు హమాలి కార్మికులకు వడదెబ్బపై అవగాహన కల్పించి వడదెబ్బ తగలకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు తెలియజేశారు. అలాగే వడదెబ్బ తగిలినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ రక్షణ చర్యల గురించి వివరించారు. అదేవిధంగా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) ప్రాముఖ్యతను వివరించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకుని ఇంటికే పరిమితం అవ్వాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించి గొడుగు టోపీ లేదా టవల్ లాంటి సాంప్రదాయ దుస్తులను తప్పకుండా ఉపయోగించాలని వివరించారు.

## చందూర్ గ్రామంలో కుస్తీ పోటీ లో చివరి కుస్తీ గెలిచిన పైల్వాన్ కి. 11.వేల రూపాయల ఖరీదైన వెండి కడెం సర్పంచ్ మధు అందజేశారు.



**ప్రజా జ్యోతి బోధన్ మే** 2..నిజాంబాద్ జిల్లా చందూరు మండలంలోని ఈరోజు కుస్తీ పోటీలు ఎల్లమ్మ జాతర సందర్భంగా ఈ గ్రామంలో ప్రతి సంవత్సరం కుస్తీ పోటీలునిర్వహించడం జరుగుతుంది. పాత ఆచారం ప్రకారం ఈ సంవత్సరం కొత్తగా ఎన్నికైన సర్పంచ్ మధు ఉప సర్పంచ్ సాయిలు. గ్రామం పెద్దలు అందరూ కలిసి ఆచారం మరవకూడదని గ్రామ పెద్దలందరూ కలిసి గ్రామ ఆచారాన్ని పోగొట్టుకోకుండా నిర్వహించడం జరిగింది 50. రూపాయల కుస్తీ నుండి 11.వేల రూపాయల వరకు కుస్తీ పోటీ లు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని అలాగే కుస్తీ పోటీలను కూడా చూసి అనంతరం తెల్లారి జాతర జరుగుతుంది కాబట్టి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి దగ్గరకు వచ్చి మొక్కులు మొక్కుకొని తమ మనసులో ఉన్న కోరికలను నెరవేరుస్తుంది కాబట్టి ప్రజలు ఈ గ్రామానికి రావడం జరుగుతుంది

## మహిళలు మేము దేంట్లో తక్కువ కాదని చెప్పుకోవడానికి ఈ మహిళ ఎగ్జాంపుల్...




**ప్రజా జ్యోతి బోధన్ మే 2..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా దీపిక అనే మహిళ ఉదయం నాలుగు గంటల నుండి మధ్యాహ్నం 11:00 వరకు తను రోడ్డుపై ఇడ్లీ వడ అమ్ముతూ జీవన విధానం కొనసాగిస్తుంది అనంతరం నందిని హోటల్లో కూడా ఆమె రాత్రి 10 గంటల వరకు పనిచేస్తుంది దీపిక భర్త దత్తాత్రి. వీరు హోటల్ మేనేజ్మెంట్ చేస్తారు కానీ దీపిక అనే మహిళ ఇద్దరు మహిళలు చేసుకుందా పెట్టుకొని ప్రతి ఒక్క కస్టమర్ కి ఏమాత్రం కోపం లేకుండా వచ్చిన వారికి ఇడ్లీ వడ పూరి ఏది కావాలంటే అది ఇవ్వడంలో ఈమెకు ఓపిక ఎక్కువ ప్రతిభగల మహిళ కొంతమంది మహిళలు ఇంటి పని చేయడానికి ఇసుక్కుంటారు కొన్ని దీపిక అనే మహిళ అటు ఇంటి పనితో పాటు ఇటు టిఫిన్ సెంటర్ నడపడం చాలా గర్వకారణంగా ఉంది మహిళ మానురాలు. తలుచుకుంటే తన జీవితాన్ని ఎవరి మీద ఆధారపడకుండా కష్టపడి బతుకుజరిగి ఆధ్వర్యంలో నేర్చుకోవాలి ఈ మహిళను చూసి నేర్చుకోండి ఉదయం నుండి సాయంత్రం వరకు కష్టపడే ఈ మహిళ ఏ కన్నా తల్లి బిడ్డను తెలియదు కానీ కష్టంలో మాత్రం మగవారికి దీటుగా పనిచేయడం చాలా గర్వకరణం

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం.



**రెంజల్, మే 02(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఇటీవల విడుదలైనటువంటి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించడంతో సర్పంచ్ ధనురి నర్సవ్వ అబ్బయ్య విద్యార్థులకు ఘనంగా సన్మానించి అభినందించారు. ఆమె మాట్లాడుతూ దూపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు ఘనంగా సన్మానించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంకా రాబోయే రోజుల్లోవిద్యార్థులు పై చదువులు చదువుతూ మంచి స్థాయిలో స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి గల కారణమైనటువంటి ఉపాధ్యాయులకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రమోహన్, ఉప సర్పంచ్ రాణి, మాది సొసైటీ చైర్మన్ భూమ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లింగన్న యాదవ్, వార్డ్ మెంబర్లు అజయ్, హరీష్,అంజన్న, సాయిలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ ఐకెపి కొనుగోలు కేంద్రంలో విజిలెన్స్ అధికారుల తనిఖీ



**సిరికొండ( ప్రజా జ్యోతి )మే** 2 సిరికొండ మండల కేంద్రం లోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లై విజిలెన్స్ అధికారి శేఖర్ రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం నిర్వహణపై రైతులను అడిగి తెలుసుకున్నారు కొనుగోలు కేంద్రం వద్ద సౌకర్యాలు ఏమి కల్పించడం లేదని రైతులు తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని తరలించడానికి లారీ డ్రైవర్ కు రూ 4 అదనంగా వసూలు చేస్తున్నారని రైతులు తెలిపారు లారీలు సకాలంలో రావడంలేదని అధికారుల దృష్టికి రైతులు తీసుకెళ్లారు సెంటర్ ఇన్చార్జి అందుబాటులో లేకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు వెంట సివిల్ సప్లై అధికారులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న పోలీసులకు ఘన సన్మానం



**రుద్రూర్ మే 02(ప్రజా జ్యోతి):** రుద్రూర్ పోలీస్ స్టేషన్లో గత ఐదేళ్లుగా విధులు నిర్వహించిన బదిలీపై వెళ్తున్న ముగ్గురు పోలీసు సిబ్బందికి శనివారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఏ. రాజు నిజామాబాద్ వి టౌన్ పోలీస్ స్టేషన్కు, ఎం.ఏ. అంజాద్ బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్కు, ఎం.డి. యూసుఫ్ మొహినుద్దీన్ బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు.రుద్రూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐతో పాటు సిబ్బంది శాలువాలతో సత్కరించారు.వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డికి వినతి ఆలయ నిర్మాణానికిఅనుమతులు ఇప్పించాలని తిర్మన్ పల్లి గంగపుత్ర కులస్తుల విజ్ఞప్తి



**నిజామాబాదు రూలర్ ( ప్రజా జ్యోతి)**మే 2 నిజామాబాద్ రూరల్ మండలం తిర్మన్ పల్లి గ్రామం చెరువులో గల గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇప్పించాలని కోరుతూ.. సర్పంచ్ మోహన్ నేతృత్వంలో గంగపుత్ర కులస్తులు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెరువులో గల గంగమ్మ తల్లి విగ్రహానికి నిత్యం పూజలు చేస్తుంటామని వర్షాకాలంలో విగ్రహం మునిగిపోతూ వస్తుందన్నారు. కావున తమంత చందాలు వేసుకొని ఆలయ నిర్మాణానికి పూనుకున్నట్లు దానికి సంబంధించిన అనుమతులు సంబంధిత అధికారుల ద్వారా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆ దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, స్థానిక నాయకులు కిరణ్, గంగపుత్ర కులస్తులు,గ్రామస్థులు ఉన్నారు.

## పారిశుద్ కార్మికులు చేయని పని పక్కన కూరగాయల దుకాణమైన డ్రైనేజీ తీయడం గమనహరం.



**కోటగిరి, మే 2, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో మూడు నాలుగు వార్డు మధ్యలో డ్రైనేజీ గ్రామపంచాయతీ సపాయి సిబ్బంది డ్రైనేజీ సక్రమంగా తీయడం లేదని తనకున్న కూరగాయల చిన్నపాటి దుకాణం పక్కన ఉండడంతో తను పారాపట్టి ఏ విధంగా తీయాలో ఆయన చూపించాడు అది వీళ్లకు తీయడం చేతకాదట కోటగిరి గ్రామపంచాయతీ కార్మికుల మేము తీయలేము ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని తిరగబడటం గమన హారం, వారి అశ్రద్ధ వల్ల డేనేజీలు ఎక్కడికి కానీ నిలిచిపోతున్నాయి. కోటగిరి మండలంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను పాతవారిని మార్చి కొత్తవారినిగా పెట్టి పని చేయించాలని గ్రామ ప్రజలు చాలామంది కోరుకుంటున్నారు మరి పని చేసినా గాని ఆయా వాడల్లో ప్రతి ఇంటి వాళ్ళ ముందల డబ్బులు అడగడం కూడా, వారు పని చేయరు కానీ ప్రతి ఇంటి నుంచి డబ్బులు కావాలి ఎంతోకొంత మల్ల డ్రైనేజీ అదే విధంగా ఉంటుంది వెళ్ళిపోతారు ఏమన్నా పని ఇంతే అని అంటారు పట్టించుకోవాలి ఆయా వార్డుల ప్రజలు తెలియజేశారు పాల్గొన్నారు

# రాత్రి పూట కాఫీ తాగితే నిద్రకే కాదు.. ఈ విషయాల్లోనూ సమస్యలే వస్తాయి..



చాలా మంది కాఫీని ఇష్టంగా తాగుతూ ఉంటారు. పగటి పూట మాత్రమే కాకుండా రాత్రి కూడా కాఫీని తాగుతూ ఉంటారు. ఇలా రాత్రి సమయంలో కాఫీ తాగడం వల్ల నిద్ర భంగం అవుతుందన్న సంగతి అందరికీ చాలాకాలంగా తెలిసిందే. అయితే తాజా పరిశోధన ప్రకారం, ఇది కేవలం నిద్రపై ప్రభావం చూపడమే కాకుండా ప్రవర్తనపై కూడా ప్రభావం చూపిస్తుందని వెల్లడైంది. ముఖ్యంగా మహిళల్లో ఆత్రుత ప్రమాదకర నిర్ణయాల వైపు మొగ్గు చూపే అవకాశముందని అధ్యయనం చెబుతోంది. కాఫీలో ఉండే కెఫీన్ శక్తివంతమైన ఉద్దీపక పదార్థం. ఇది మెదడులో నిద్రను ప్రోత్సహించే అడెనోసిన్ అనే రసాయనాన్ని నిరోధించి మేల్కొలుపును పెంచుతుంది. అందుకే రాత్రివేళ కాఫీ తాగితే నిద్రపోవడం కష్టమవుతుంది.

**ఆలోచించకుండా స్పందించే అవకాశం..**

కానీ తాజా పరిశోధనలు ఈ ప్రభావం నిద్రకే పరిమితం కాదని సూచిస్తున్నాయి. ఈ అధ్యయనం ప్రకారం, రాత్రి సమయంలో కెఫీన్ తీసుకున్నప్పుడు ప్రవర్తన నియంత్రణ తగ్గే అవకాశం ఉంటుందని తేలింది. పరిశోధకులు ఫ్రూట్ ఫ్లైస్‌పై చేసిన పరీక్షల్లో, రాత్రివేళ కెఫీన్ తీసుకున్న వాటిలో ఆలోచించకుండా స్పందించే స్వభావం ఎక్కువగా కనిపించినట్లు గుర్తించారు. అవి ప్రతికూల పరిస్థితుల్లో కూడా తమ చర్యలను నియంత్రించలేకపోయినట్లు గమనించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇదే ప్రభావం పగటిపూట కెఫీన్ తీసుకున్నప్పుడు కనిపించలేదు. అంటే కాఫీ తాగే సమయం చాలా కీలకమని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. మహిళల్లో ఈ ప్రభావం మరింతగా ఉంటుందని పరిశోధన సూచిస్తోంది.

**మహిళల్లో వేరుగా..**

హార్మోన్లు, మెటబాలిజం, మెదడు రసాయనాల వ్యత్యాసాల కారణంగా కెఫీన్ ప్రభావం మహిళల్లో వేరుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే కారణంగా మహిళల్లో ఆత్రుత, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు ఎక్కువగా కనిపించే అవకాశం ఉంటుంది. కెఫీన్ మెదడులో డోపమైన్, నోరెపినెఫ్రిన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్లను ఉత్తేజితం చేస్తుంది. ఇది దృష్టి కేంద్రీకరణకు సహాయపడినా, అధిక స్థాయిలో ఉంటే మెదడును అతిగా ఉత్తేజితం చేస్తుంది. ముఖ్యంగా రాత్రి సమయంలో శరీరం విశ్రాంతికి సిద్ధమవుతున్నప్పుడు ఇది సహజ రిథమ్‌ను దెబ్బతీస్తుంది. నిద్రలేమి వల్ల నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, భావోద్వేగ నియంత్రణ తగ్గిపోతాయి. ఈ పరిస్థితిలో కెఫీన్ కూడా తోడైతే, ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకునే ప్రమాదం పెరుగుతుంది. ఇది ఆర్థిక నిర్ణయాలు, డ్రైవింగ్, ఇతర ప్రవర్తనలపై కూడా ప్రభావం చూపిస్తుంది.

**దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం..**

అయితే ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో, రాత్రివేళ పని చేయడానికి చాలా మంది కాఫీపై ఆధారపడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, నైట్ షిఫ్ట్ వర్కర్లు ఎక్కువగా కెఫీన్ తీసుకుంటున్నారు. ఇది తాత్కాలికంగా మెళకువను ఇచ్చినా, దీర్ఘకాలంలో నిద్ర, ప్రవర్తనపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. కాఫీ తాగడంలో పరిమితి మాత్రమే కాకుండా సమయం కూడా ముఖ్యమని ఈ అధ్యయనం చెబుతోంది. రాత్రివేళ కాఫీ తాగడం తగ్గించి, పగటిపూట మాత్రమే తీసుకోవడం ద్వారా నిద్ర నాణ్యతతోపాటు మెదడు పనితీరు, నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# ఈ లక్షణాలు కనిపిస్తుంటే కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నట్లే.. ఏం చేయాలంటే..



ప్రస్తుతం చాలా మందిని వేధిస్తున్న అనారోగ్య సమస్యల్లో హై కొలెస్ట్రాల్ సమస్య కూడా ఒకటి. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. హై కొలెస్ట్రాల్ అనేది సాధారణంగా కనిపించేదే అయినప్పటికీ, ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు దానిని హై కొలెస్ట్రాల్ అంటారు. ఇది కణాల నిర్మాణం, హార్మోన్ల తయారీలో అవసరమైన పదార్థమే అయినప్పటికీ, అధికంగా ఉండటం గుండె సంబంధిత వ్యాధులకు కారణమవుతుంది. కొలెస్ట్రాల్‌లో ప్రధానంగా రెండు రకాలు ఉంటాయి. ఎల్డీఎల్ (లో-డెన్సిటీ లిపోప్రోటీన్), దీనిని బ్యాడ్ కొలెస్ట్రాల్ అంటారు, హెచ్డీఎల్ (హై-డెన్సిటీ లిపోప్రోటీన్), దీనిని గుడ్ కొలెస్ట్రాల్ అంటారు. ఎల్డీఎల్ స్థాయిలు పెరిగితే రక్తనాళాల్లో ప్లాక్ పేరుకుపోయి అవి ఇరుకవుతాయి. దీనివల్ల గుండెజబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది.

**పరోక్ష సంకేతాలు..**

హై కొలెస్ట్రాల్‌కు ప్రత్యేకంగా కనిపించే లక్షణాలు సాధారణంగా ఉండవు. అందుకే దీనిని సైలెంట్ ప్రాబ్లమ్ గా కూడా పేర్కొంటారు. రక్త పరీక్ష ద్వారానే దీన్ని కచ్చితంగా గుర్తించవచ్చు. అయితే కొన్నిసార్లు పరోక్షంగా కనిపించే కొన్ని సంకేతాలు ఉంటాయి. కొంతమందిలో ఛాతినొప్పి (అంజైనా), శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట వంటి సమస్యలు కనిపిస్తాయి. అలాగే మోచేతులు, మోకాళ్లు లేదా కండరాల దగ్గర పసుపు రంగులో ఉండే కొవ్వు గడ్డలు కనిపించడం, కళ్ల మూలల్లో పసుపు మచ్చలు రావడం, కళ్లలోని ఐరిస్ చుట్టూ తెలుపు లేదా బూడిద రంగు వలయం ఏర్పడటం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. అయితే ఇవి నేరుగా హై కొలెస్ట్రాల్ లక్షణాలు కాకుండా, దీని వల్ల కలిగే సమస్యల సూచనలు. ముఖ్యంగా అథెరోస్క్లిరోసిస్ (రక్తనాళాల్లో ప్లాక్ పేరుకుపోవడం) వల్ల రక్తప్రసరణ తగ్గి పలు లక్షణాలు కనిపిస్తాయి.

## చక్కెరకు బదులుగా వాడుకోవాల్సిన ప్రత్యామ్నాయ తీపి పదార్థాలు ఇవే..



తీపి కోసం ఎక్కువగా చక్కెరపై ఆధారపడుతూ ఉంటారు. అనేక తీపి వంటకాల్లో చక్కెరను ఉపయోగిస్తూ ఉంటారు. అయితే చక్కెరపై చాలా మందికి మిశ్రమ భావనలు ఉంటాయి. ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా, తీపి పదార్థాలు తినకుండా ఉండలేరు. అయితే ఇప్పుడు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, రుచి తగ్గకుండా ఉపయోగించుకునే సహజ ప్రత్యామ్నాయ స్వీట్‌నర్లు అందుబాటులోకి వచ్చాయి. ఇవి గ్లైసెమిక్ ఇండెక్స్, పోషకాలు, రుచుల్లో తేడా కలిగి ఉన్నప్పటికీ భారతీయ వంటకాలలో సులభంగా ఉపయోగించుకోవచ్చు. అయితే ఒక ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. తెల్ల చక్కెరకు బదులుగా ఆరోగ్యకరమైన స్వీట్‌నర్ వాడుతున్నప్పటికి ఎక్కువగా తినొచ్చనే అర్థం కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం, రోజువారీ క్యాలరీలలో 10 శాతం కన్నా తక్కువ మాత్రమే చక్కెరల నుంచి రావాలి. నిపుణులు రోజుకు రెండు టీ స్పూన్లు మించకూడదని సూచిస్తున్నారు. చక్కెరకు బదులుగా వాడుకోదగిన ఇతర స్వీట్‌నర్ల గురించి అలాగే వాటిని ఎలా తీసుకోవాలి.. అన్న వివరాల గురించి వారు వివరిస్తున్నారు.

**బెల్లం, తేనె..**

భారతీయ ఇళ్లలో తరతరాలుగా ఉపయోగిస్తున్న బెల్లం ఒక మంచి ప్రత్యామ్నాయం. ఇది తక్కువ ప్రాసెసింగ్‌తో తయారవుతుంది కాబట్టి ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి. దీని రుచి గాఢంగా ఉండి ఖీర్, హల్వా, లడ్డూల వంటి వంటకాలకు ప్రత్యేకమైన టేస్ట్ ఇస్తుంది. తేనె కూడా మరో ఆరోగ్యకరమైన స్వీట్‌నర్. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఎంజైములు ఉంటాయి. అయితే తేనెను అధిక ఉష్ణోగ్రతకు వేడి చేయకూడదు. చల్లని లేదా స్వల్పంగా వేడిగా ఉన్న పదార్థాల్లో కలిపి వాడుకోవాలి. అదే విధంగా ఖర్జూరాలు (డేట్స్), డేట్ సిరప్ సహజంగా తీపి కలిగినవి.

# ఈ లక్షణాలు కనిపిస్తే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం సరిగ్గా లేనట్లే..



ప్రస్తుత కాలంలో జీవనశైలి మార్పులు, ప్రాసెస్డ్ ఆహారం, ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాలతో ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎక్కువమందిలో కనిపిస్తున్నాయి. చాలా సందర్భాల్లో బయటికి కనిపించే లక్షణాలనే పట్టించుకుంటారు కానీ వాటి మూల కారణం గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యంతో సంబంధం ఉండొచ్చని గుర్తించరు. అందుకే గట్ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరం. ఇక శరీర ఆరోగ్యానికి గట్ (+ప్) ఎంత ముఖ్యమో కొత్త పరిశోధనలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి. సెకండ్ బ్రెయిన్ గా పిలిచే గట్ సరిగా పనిచేయకపోతే, అది కేవలం జీర్ణక్రియకే కాకుండా మెదడు పనితీరు, రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. 16వ ప్రోబయోటిక్ సింపోజియంలో నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం, భారత్‌లో 10 మందిలో 7 మంది ఏదో ఒక గట్ సమస్యతో బాధపడుతున్నారని వెల్లడైంది.

**జీర్ణ వ్యవస్థలో వాపు పెరిగితే..**

గట్ అసమతుల్యత అనేది చాలా సార్లు స్పష్టంగా కనిపించని లక్షణాల ద్వారా బయటపడుతుంది. వీటిని సాధారణంగా గమనించకుండా వదిలేస్తారు. అయితే ఈ సంకేతాలను ముందుగానే గుర్తిస్తే, ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. గట్ అసమతుల్యతను సూచించే సంకేతాల గురించి వైద్యులు వివరిస్తున్నారు. గట్ అసమతుల్యతకు ఒక ముఖ్య సంకేతం తలలో నిరంతరం చుండ్రు లేదా దురద. గట్‌లో ఇన్‌ఫ్లమేషన్ పెరిగితే అది చర్మంపై కూడా ప్రభావం చూపుతుంది. మంచి బ్యాక్టీరియా, చెడు బ్యాక్టీరియా మధ్య సమతుల్యత కోల్పోతే ఈ సమస్యలు వస్తాయి. అలాగే కారణం తెలియని అలసట కూడా గట్ సమస్యలకు సంకేతంగా నిలుస్తుంది. సరిపడా విశ్రాంతి తీసుకున్నా కూడా అలసటగా అనిపిస్తే, అది శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా శోషించకపోవడం వల్ల అవుతుంది.

**చక్కెర పట్ల ఆకర్షణ పెరగడం..**

మూడవ లక్షణం మూడ్ స్వింగ్స్ లేదా ఆందోళన. గట్, మెదడు మధ్య ఉన్న సంబంధం (గట్-బ్రెయిన్ యాక్సిస్) వల్ల గట్ ఆరోగ్యం ప్రభావితం అయితే సెరోటోనిన్ ఉత్పత్తి తగ్గి భావోద్వేగాల్లో మార్పులు వస్తాయి. అలాగే బ్లోటింగ్ (ఉబ్బరం), అసమాన మల విసర్జన కూడా గట్ సమస్యలకు ప్రధాన సంకేతాలు. ఇవి ఇర్రిటబుల్ బవెల్ సిండ్రోమ్ వంటి సమస్యలకు దారితీస్తాయి. ఈ లక్షణాలు నిరంతరం ఉంటే వైద్యులను సంప్రదించడం అవసరం. చక్కెర పట్ల ఆకర్షణ పెరగడం కూడా గట్ అసమతుల్యతకు మరో సూచన. గట్‌లో చెడు బ్యాక్టీరియా పెరిగితే అవి చక్కెరపై ఆధారపడతాయి. దీంతో తీపి తినాలనే కోరిక పెరుగుతుంది. చర్మంపై మొటిమలు లేదా బ్రేకౌట్స్ రావడం కూడా గట్ ఆరోగ్యంతో సంబంధం కలిగి ఉంటుంది.

**అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్ ను తింటే..**

అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోవడం వల్ల గట్ బలహీనపడి చర్మ సమస్యలు పెరుగుతాయి. తరచూ జలుబు, ఇన్ఫెక్షన్లు రావడం లేదా రోగనిరోధక శక్తి తగ్గడం కూడా గట్ సమస్యల వల్లే జరుగుతుంది. ఎందుకంటే శరీరంలోని 70 ఇమ్యూన్ కణాలు గట్‌లోనే ఉంటాయి. ఇక గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. ఫైబర్ అధికంగా ఉన్న ఆహారం, ఫెర్మెంటెడ్ ఫుడ్స్ తీసుకోవడం, తగినంత నీరు తాగడం అవసరం. అలాగే సరైన నిద్ర, ఒత్తిడి నియంత్రణ, రోజువారీ వ్యాయామం కూడా ముఖ్యమైనవి. గట్ ఆరోగ్యం శరీర మొత్తం ఆరోగ్యానికి పునాది. శరీరం ఇచ్చే చిన్న సంకేతాలను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైతే వైద్యులను సంప్రదించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# బిజినెస్

## టెక్ మహీంద్రా చేతికి కెనడా ఐటీ కంపెనీ




**న్యూఢిల్లీ:** ఐటీ సేవల దిగ్గజం టెక్ మహీంద్రా కెనడా కంపెనీ అల్లూరి టెక్నాలజీస్ ఇంక్(అవాంట్)ను కొనుగోలు చేయనుంది. ఇందుకు ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీనిలో భాగంగా తొలుత 85% వాటాను సొంతం చేసుకోనుంది. ఇందుకు 2.8 కోట్ల కెనడియన్ డాలర్లు(రూ. 171 కోట్లు) వెచ్చించనుంది. మూడేళ్ల తదుపరి మిగిలిన 15% వాటాను ముందుగా నిర్ణయించిన ధర ప్రకారం కొనుగోలు చేయనున్నట్లు టెక్ మహీంద్రా పేర్కొంది. అవాంట్‌తో.. సొంత అనుబంధ కంపెనీ టెక్ మహీంద్రా కన్సల్టింగ్ గ్రూప్(టీఎంసీజీ) వాటా కొనుగోలు ఒప్పందం(ఎస్‌పీఏ) కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. తాజా కొనుగోలుతో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సరవసులు, ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ) విభాగంలో మరింత బలపడే వీలున్నట్లు తెలియజేసింది. 2029 జూన్ 30కల్లా మిగిలిన 15% వాటా సైతం దక్కించుకోనున్నట్లు వెల్లడించింది. ఈ కొనుగోలు ద్వారా ఉత్తర అమెరికా మార్కెట్‌లో టెక్ మహీంద్రా తన ఉనికిని మరింత సుస్థిరం చేసుకోనుంది. ముఖ్యంగా అల్లూరి టెక్నాలజీస్‌కు ఉన్న డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ నైపుణ్యం, టెక్ మహీంద్రా గ్లోబల్ నెట్‌వర్క్‌కు తోడవ్వడం వల్ల క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాల్లో కొత్త ప్రాజెక్టులను చేజిక్కించుకునే అవకాశం ఉంటుంది.

## పోస్టాఫీసు బ్యాంక్‌లో కొత్త అకౌంట్.. జీరో బ్యాలెన్స్‌తో..




కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ కొత్త అకౌంట్‌ను తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా శక్తికి ఆర్థికంగా మరింత ఊతమిచ్చేందుకు 'స్వయం సహాయక బృందాల పొదుపు ఖాతా'ను ప్రత్యేకంగా ప్రారంభించింది. ఎటువంటి ఛార్జీలు లేని ఈ ఖాతా ద్వారా మహిళా సంఘాలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కానున్నాయి.

ఈ ఖాతా ప్రత్యేకతలు ఇవే..

మహిళా సంఘాల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ ఖాతాలో అనేక ఆకర్షణీయమైన ఫీచర్లు ఉన్నాయి.

జీరో బ్యాలెన్స్: ఖాతాలో కనీస నిల్వ ఉంచాల్సిన అవసరం లేదు. దీనిపై ఎలాంటి జరిమానాలు ఉండవు.

పరిమితి: ఈ ఖాతాలో గరిష్టంగా రూ. 2,00,000 వరకు నగదును ఉంచుకోవచ్చు.

ఉచిత సేవలు: నగదు జమ ఉపసంహరణపై ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరు. అలాగే, క్యూఆర్ కార్డ్ కూడా ఉచితంగానే అందజేస్తారు. ఖాతా మూసివేతకు కూడా ఎటువంటి ఛార్జీలు లేకపోవడం విశేషం.

# సామాన్యుడిపైకి గ్యాస్ మిస్సైల్

## వాణిజ్య ఎల్‌పీజీ ధర 5 నెలల్లో రూ.1,491 పెంపు

**న్యూఢిల్లీ :** కార్మిక దినోత్సవం రోజున ప్రజలకు కేంద్రంలోని మోదీ సర్కార్ ఊహించని గిఫ్ట్ ఇచ్చింది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం ఎలా ఉన్నప్పటికీ ప్రజలపై ఎటువంటి ఇంధన భారం మోపబోమని ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు పదేపదే హామీ ఇచ్చిన బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. ఎన్నికలు ముగిసిన వెంటనే ప్లేట్ ఫిరాయించింది. ప్రజలపై గ్యాస్ పిడుగు వేసింది. దేశవ్యాప్తంగా హోటళ్లు, రెస్టారెంట్లు, చిరు టిఫిన్ సెంటర్లు ఉపయోగించే వాణిజ్య సిలిండర్‌పై రికార్డు స్థాయిలో మోయలేని భారం మోపింది. 19 కిలోల సిలిండర్‌పై దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఒకేసారి రూ.993 పెంచేసింది. దీంతో ఢిల్లీలో దాని ధర రూ. 3,071.50కి చేరింది. అలాగే 5 కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్ల ధరలను ఒక్కో బాటిల్‌కు రూ. 549 నుంచి రూ. 810.50కి పెంచింది. 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ (డొమెస్టిక్ ఎల్‌పీజీ) ధర ప్రస్తుతం రూ. 913 కాగా, 5 కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్ ధర దానికంటే కొంచెం తక్కువగా ఉంది. అలాగే టెలికం సిగ్నల్ టవర్లు వంటి పారిశ్రామిక వినియోగదారులు వాడే బల్క్ డీజిల్ ధర లీటరుకు రూ. 137 నుంచి రూ. 149కి పెరిగింది. పెట్రోల్ పంపుల వద్ద లభించే లీటరు డీజిల్ ధర రూ. 87.62తో పోలిస్తే ఈ ధరలు ఎక్కువ. అంతర్జాతీయ విమానయాన సంస్థల జెట్ ఇంధనం ధరను కూడా ప్రభుత్వం భారీగా పెంచింది. వాణిజ్య ఎల్‌పీజీ ధర గడచిన 5 నెలల్లో రికార్డు స్థాయిలో రూ. 1,491 పెరిగింది. మార్చి 1 రూ. 28 పెంచగా మార్చి 7న రూ. 114.5 పెంచారు. తాజాగా రికార్డు స్థాయిలో రూ. 993 పెంచుతున్నట్లు ప్రభుత్వ అధీనంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ శుక్రవారం ప్రకటించింది. ఈ పెంపు వల్ల



దేశవ్యాప్తంగా ఉన్న హోటళ్లు, చిన్న టిఫిన్ సెంటర్ల నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రభావం నేరుగా వినియోగదారుడిపై పడే అవకాశం అధికంగా ఉంది. కాగా , విమానయాన సంస్థలు, వినియోగదారులను కాపాడేందుకు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెరుగుతున్న ప్రపంచ ఇంధన ధరల భారాన్ని భరించాలని నిర్ణయించుకున్నాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐఓసీ) తెలిపింది. పెట్రోల్, డీజిల్, గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల రిటైల్ ధరలు స్థిరంగా ఉండగా అంతర్జాతీయ ధరల అస్థిరత నుండి వినియోగదారులను రక్షించడం, సాధారణ ప్రజలను ప్రభావితం చేసే కీలక ఇంధనాల ధరలలో ఎటువంటి సవరణ జరగలేదని ఐఓసీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ముడి సరుకుల ఖర్చుల ఆధారంగా ప్రతి నెలా ఒకటో తేదీన ఏటీఎఫ్ ధరలను సవరిస్తారు.

**ఏటీఎఫ్ ధర 5% పెంపు**

అంతర్జాతీయ విమానయాన సంస్థల జెట్ ఇంధన ధరలను 5 శాతం పెంచారు. వరుసగా ఇది రెండో నెల పెంపు. ప్రభుత్వ రంగ చమురు సంస్థల ప్రకారం భారత్‌లో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయానికి నిలయమైన ఢిల్లీలో అంతర్జాతీయ విమానయాన సంస్థలకు ఏటీఎఫ్ ధరలను కిలోలీటరుకు 76.55 డాలర్లు లేదా 5.33 శాతం పెంచి 511.86 డాలర్లకు చేర్చారు. మొత్తం వినియోగంలో దాదాపు 90 శాతం వాటా ఉన్న పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు యథాతథంగా ఉన్నాయని ఐఓసీ తెలిపింది.

**డొమెస్టిక్ ఎల్పీజీ యథాతథం**

గృహ వినియోగ వంటగ్యాస్ ధరలు యథాతథంగా ఉన్నాయి. మార్చి 7న చివరిసారిగా ధరలను సవరించారు. అప్పుడు 14.2 కిలోల సిలిండర్‌పై రూ. 60 పెంచారు. ప్రస్తుతం ఢిల్లీలో ఒక గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 913గా ఉంది. గత ఏడాది మార్చిలో లీటరుకు రూ. 2 తగ్గించిన అనంతరం పెట్రోల్, డీజిల్ ధరలు కూడా స్తంభించిపోయాయి. ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ. 94.72 కాగా డీజిల్ ధర లీటరుకు రూ. 87.62గా ఉంది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం అంతర్జాతీయ బెంచ్‌మార్కులు, మారకపు రేట్లకు అనుగుణంగా నెలవారీగా ఏటీఎఫ్, ఎల్‌పీజీ ధరలను సవరిస్తాయి.

## రిలయన్స్, యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్‌కు బిగ్ డీల్

భారతదేశ ఇంధన భద్రతను బలోపేతం చేసే దిశగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కీలక అడుగు వేసింది. దేశంలోనే తొలిసారిగా అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్ (యూసీజీ) సాంకేతికతకు వీలు కల్పించేలా రూపొందించిన వాణిజ్య బొగ్గు గనులను రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకు న్నాయి. ఈ మేరకు నాలుగు బొగ్గు గనులకు సంబంధించిన 'కోల్ మైన్ డెవలప్‌మెంట్ అండ్ ప్రొడక్షన్ అగ్రిమెంట్స్' (సీఎంపీడీఏ)పై సంస్థలు సంతకాలు చేశాయి.

**ఎవరికి ఏ గనులు?**

రిలయన్స్ ఇండస్ట్రీస్: ఆంధ్రప్రదేశ్‌లోని రెచెర్ల, చింతలపూడి సెక్టార్ ఏ1 బొగ్గు గనులను సొంతం చేసుకుంది.

యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్: ఒడిశాలోని బెల్పహార్, తంగార్దిహి ఈస్ట్ బొగ్గు గనులను దక్కించుకుంది.

ఈ నాలుగు గనుల్లో రెండు పాక్షికంగా నిర్వహిస్తున్నావి కాగా, మరో రెండు పూర్తిగా కార్యకలాపాలు సాగిస్తున్నవి.

ఏమిటీ యూసీజీ ప్రత్యేకత?

సాధారణంగా బొగ్గును గనుల నుంచి వెలికితీసి ఆపై విద్యుత్ లేదా ఇంధనం కోసం ఉపయోగిస్తారు. అయితే, యూసీజీ సాంకేతికత అందుకు భిన్నం. ఇది బొగ్గును నేరుగా సీమ్ (నేల లోపల బొగ్గు పొర)లోనే సింథటిక్ వాయువు (సిన్‌గ్యాస్)గా మారుస్తుంది. దీనివల్ల





సంప్రదాయ మైనింగ్ అవసరం ఉండదు. సాధారణ పద్ధతుల్లో దీన్ని వెలికితీయడం కష్టసాధ్యం. ఈ పద్ధతి ద్వారా లోతైన బొగ్గు పొరల నుంచి కూడా సింథటిక్ వాయువును తయారు చేయవచ్చు. బొగ్గు మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, ఈ గనులలో సాంప్రదాయ మైనింగ్‌తో పాటు యూసీజీ పద్ధతిని కూడా అనుసరించే వెసులుబాటును ఆపరేటర్లకు కల్పించారు. ఇది దేశంలోని ఇంధన వనరులను గణనీయంగా పెంచుతుంది. ఈ ప్రాజెక్టులు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా దేశీయ పారిశ్రామిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీని ద్వారా వెలువడే సిన్‌గ్యాస్ యూరియా, అమ్మోనియా తయారీకి కీలకంగా మారుతుంది. ఇది ఎరువుల దిగుమతులపై భారత్‌కున్న ఆధారపడటాన్ని తగ్గించి ఆహార భద్రతకు ఊతమిస్తుంది. కెమికల్స్, పెట్రోకెమికల్స్ తయారీలో సహజ వాయువు, నాఫ్తా స్థానంలో ఈ సిన్‌గ్యాస్‌ను ఉపయోగించి మిథనాల్, డైమిథైల్ ఈథర్ (డీఎంఈ), ఇతర సింథటిక్ ఇంధనాలను స్వదేశంలోనే తయారు చేసే అవకాశం లభిస్తుంది. ఈ నాలుగు ఒప్పందాలతో కలిపి ఇప్పటివరకు వాణిజ్య బొగ్గు వేలం ద్వారా జరిగిన మొత్తం ఒప్పందాల సంఖ్య 138కి చేరుకుంది.

# జీవితంలో ఇంతలా భయపడే రోజు వస్తుందనుకోలేదు

న్యూజిలాండ్ స్టార్, ఢిల్లీ క్యాపిటల్స్ పేసర్ కైలీ జెమీసన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన జీవితంలో పదిహేనేళ్ల పిల్లాడికి కూడా భయపడాల్సిన రోజు వస్తుందని అస్సలు ఊహించలేదన్నాడు. అతడిని అవుట్ చేసేందుకు ఆసీస్ దిగ్గజ పేసర్ మిచెల్ స్టార్క్‌తో చర్చించాల్సి వచ్చిందని పేర్కొన్నాడు.

**36 బంతుల్లోనే శతక్కొట్టాడు**

అవును.. జెమీసన్ చెప్తున్నది రాజస్తాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ గురించే!.. ఐపీఎల్-2026లో ఈ లెఫ్టాండర్ బ్యాటర్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఇప్పటికే ఈ సీజన్‌లో తన ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు వైభవ్. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో 36 బంతుల్లోనే శతక్కొట్టాడు.

**ఎదురుగా ఎవరున్నా డోంట్ కేర్**

ఇక ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ సందర్భంగా ప్రపంచస్థాయి బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లోనూ సిక్సర్లు బాది తన బ్యాట్ పవరేంటో మరోసారి చాటిచెప్పాడు వైభవ్. ఎదురుగా ఎంతటి దిగ్గజ బౌలర్ ఉన్నా బంతిని బాదడమే లక్ష్యంగా పెట్టుకుని పరుగులు పిండుకుంటున్నాడు.

**నేనూ భయపడ్డా**

ఈ నేపథ్యంలో తాను సైతం వైభవ్ సూర్యవంశీ విషయంలో భయపడ్డాడని కివీస్ స్టార్, ఢిల్లీ పేసర్ కైలీ జెమీసన్ అన్నాడు. కాగా శుక్రవారం నాటి మ్యాచ్‌లో ఢిల్లీ రాజస్తాన్‌తో తలపడ్డ సంగతి తెలిసిందే. జైపూర్ వేదికగా టాస్ గెలిచిన రాజస్తాన్.. తొలుత బ్యాటింగ్ చేసింది. అయితే, ప్రతీ మ్యాచ్‌లోనూ అదరగొడుతున్న ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (6), వైభవ్ సూర్యవంశీ (4)లను త్వరగానే వెనక్కి పంపడంలో ఢిల్లీ సఫలమైంది. వైభవ్‌ను జెమీసన్ బౌల్డ్ చేయగా.. జైసూను



మిచెల్ స్టార్క్ పెవిలియన్‌కు పంపాడు.

**ఢిల్లీ గెలుపు**

ఓపెనర్లు విఫలమైనా రాజస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 225 పరుగుల మేర మంచి స్కోరు సాధించింది. ధ్రువ్ జురెల్ (42), డొనోవాన్ ఫెరీరా (14 బంతుల్లో 47 నాటౌట్)లతో పాటు కెప్టెన్ రియాన్ పరాగ్ (50 బంతుల్లో 90) ఇన్నింగ్స్ ఇందుకు కారణం. అయితే, 226 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ అనూహ్య రీతిలో ఊదిపారేసింది. ఓపెనర్లు పాతుమ్ నిస్సాంక (33 బంతుల్లో 62), కేఎల్ రాహుల్ (40 బంతుల్లో 75).. వన్‌డౌన్ బ్యాటర్ నితీశ్ రాణా (17 బంతుల్లో 33) వేగంగా ఆడి పని పూర్తి చేశారు.

**ఇంతలా భయపడే రోజు వస్తుందనుకోలేదు**

ఇదిలా ఉంటే.. వైభవ్ సూర్యవంశీని త్వరగా పెవిలియన్‌కు పంపేలా తాను ముందు నుంచే సన్నద్ధమయ్యాయని జెమీసన్ తాజాగా వెల్లడించాడు. "పదిహేనేళ్ల పిల్లాడికి కూడా ఇంతలా భయపడే రోజు వస్తుందని నా జీవితంలో ఎప్పుడూ అనుకోలేదు. అతడిని అవుట్ చేసేందుకు మేము ఎన్నో వ్యూహాలు, ప్రణాళికలు రచించుకున్నాము. అందుకు తగ్గ ఫలితం వచ్చింది" అని జెమీసన్ చెప్పుకొచ్చాడు. రాజస్తాన్‌కు కీలకమైన ఓపెనింగ్ జోడీని విడదీసేందుకు తానూ, స్టార్క్ ప్లాన్ వేశామని.. అనుకున్నట్లే ఆరంభంలోనే వారిని వెనక్కి పంపామని హర్షం వ్యక్తం చేశాడు. కాగా 15 ఏళ్ల వైభవ్‌ను అవుట్ చేసిన తర్వాత.. 31 ఏళ్ల జెమీసన్ వైల్డ్‌గా సెలబ్రేట్ చేసుకున్నాడు. అతడి ముఖంలో ముఖం పెట్టి గట్టిగా అరుస్తూ చప్పట్లు కొట్టాడు. దీంతో బీసీసీఐ జెమీసన్‌ను మందలించడంతో పాటు అతడి ఖాతాలో ఓ డిమెరిట్ పాయింట్ జతచేసింది.

## దుర్గామాత కూడా ఫలితాలను అంచనా వేయలేదు: సౌరవ్ గంగూలీ



**కోల్‌కతా:** ప్రధాని మోదీ కానీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కానీ, బెంగాలీలు పూజించే దుర్గామాత కూడా 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను అంచనా వేయలేరని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నారు. మే 4వ తేదీన అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ జరనున్న నేపథ్యంలో ఆయన్ను ప్రశ్న అడగ్గా.. అలాంటి ప్రశ్నలకు తాను ఎలా సమాధానం ఇవ్వగలనన్నారు. సోమవారం బ్యాలెట్ బాక్సులను ఓపెన్ చేసిన తర్వాతే ఆ విషయం తెలుస్తుందన్నారు. అప్పుడే మనకు సమాధానం దొరుకుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఊహాగానాలు పెరిగిపోతున్న నేపథ్యంలో.. మమతా దీదీ కానీ, మోదీజీ కానీ, దుర్గామాతా కానీ వాటిని అంచనా వేయలేరన్నారు. 294 స్థానాలు ఉన్న బెంగాల్ అసెంబ్లీకి రెండు దశల్లో ఎన్నికలు జరిగాయి. ఏప్రిల్ 23, 29వ తేదీల్లో ఆ ఎన్నికలు నిర్వహించారు. ఇక ఇవాళ సౌత్ 24 పరగనాస్ జిల్లాలో 15 పోలింగ్ బూత్‌ల పరిధిలో రీపోలింగ్ నిర్వహిస్తున్నారు. బెంగాల్ ఎన్నికలకు రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర బలగాలు భారీ స్థాయిలో బందోబస్తు నిర్వహించాయి. తొలి దశ పోలింగ్ 152 స్థానాలు, రెండో దశ 142 స్థానాల్లో జరిగింది. అయితే చాలా వరకు ఎగ్జిట్ పోల్స్ .. బీజేపీకే విజయాన్ని కట్టబెట్టాయి.

# స్పోర్ట్స్

## కోచ్‌లు, సెలక్టర్లు కావలెను! ఉండాల్సిన అర్హతలు ఇవే



గత కొన్నేళ్లుగా దేశవాళీ టోర్నీల్లో సత్తా చాటలేక చతికిలపడుతోంది తమిళనాడు క్రికెట్ జట్టు. ఈ నేపథ్యంలో తమిళనాడు క్రికెట్ సంఘం శిక్షణ బృందాన్ని బలోపేతం చేసే పనిలో పడింది.

వరుస వైఫల్యాలు

కాగా గత రంజీ సీజన్‌లో గ్రూప్ దశలో ఆరో స్థానంతో సరిపెట్టుకున్న తమిళనాడు జట్టు... సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్‌లో సూపర్ లీగ్ దశకు చేరలేకపోయింది. దీంతో కోచింగ్ స్టాఫ్‌ను మార్పు చేయాలని భావించిన తమిళనాడు క్రికెట్ సంఘం (టీఎన్‌సీఏ) కొత్త కోచ్‌ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. పురుషుల, మహిళల విభాగాల్లో సీనియర్, జూనియర్ జట్లకు కొత్త కోచ్‌లను నియమించనుంది. అలాగే సెలెక్షన్ కమిటీ సభ్యులను సైతం ఎంపిక చేయనుంది. ఈ నెల 10 దరఖాస్తులకు చివరి తేదీ కాగా... పరిమిత ఓవర్లకు, టెస్టు ఫార్మాట్‌కు వేర్వేరు కోచ్‌లను ఎంపిక చేయనుంది.

ఉండాల్సిన అర్హతలు ఇవే


కాగా 60 సంవత్సరాలకు లోబడి ఉండి బీసీసీఐ లెవల్--2 కోచింగ్ సర్టిఫికెట్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని టీఎన్‌సీఏ ఒక ప్రకటనలో తెలిపింది. 'నిబంధనల ప్రకారం కొత్త కోచ్‌ల నియామకం చేపడతాం. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం తదుపరి పరీక్షలు నిర్వహిస్తాం' అని టీఎన్‌సీఏ కార్యదర్శి భగవాన్ దాస్ తెలిపారు. ప్రస్తుతం తమిళనాడు జట్లకు సెంథిల్‌నాథన్, వెంకటరమణ కోచ్‌లుగా వ్యవహరిస్తున్నారు.




## ఆకట్టుకుంటున్న 'సతీ లీలావతి' ట్రైలర్

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. చాలా కాలం తర్వాత లావణ్య లీడ్ రోల్‌లో కనిపిస్తున్న ఈ చిత్రానికి 'భీమిలీ కబడ్డీ జట్టు', 'హమీ' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వం వహించారు. 'శాకుంతలం' ఫేమ్ మలయాళ నటుడు దేవ్ మోహన్ ఇందులో హీరోగా నటించగా, భార్యాభర్తల మధ్య జరిగే సరదా గొడవలు, ఎమోషన్స్‌ను మేళవించి ఒక పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా దీనిని తెరకెక్కించారు. ఈ సినిమాను మే 8, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ ముహూర్తం ఖరారు చేసింది.

## మైండ్ గేమ్‌తో వస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్..
## ఆకట్టుకుంటున్న 'ఐ నోబడీ' టీజర్





మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, టాలెంటెడ్ నటి పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం (ఐ, నోబడీ). 'రోషాక్' వంటి ప్రయోగాత్మక చిత్రంతో మెప్పించిన దర్శకుడు నిసామ్ బషీర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే, సినిమా కథాంశం ఒక వ్యక్తి తన అస్తిత్వం కోసం చేసే పోరాటం లేదా రహస్యం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఒక సాధారణ ఉద్యోగి అనుకోకుండా కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకుంటాడు. ఆ ప్రమాదం నుండి తనను తాను కాపాడుకుంటూనే, తన కుటుంబాన్ని ఎలా రక్షించుకున్నాడు అనేదే ఈ చిత్ర ప్రధాన కథాంశంగా కనిపిస్తోంది. ఇందులో పృథ్వీరాజ్ సరికొత్త లుక్, పార్వతి నటన సినిమాపై భారీ అంచనాలను పెంచుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్ ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది. జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. ప్రతి సన్నివేశాన్ని తన మ్యూజిక్‌తో ఆయన ఎంతో ఉత్కంఠభరితంగా మలిచారు.



## వరుస యాక్షన్ చిత్రాలతో గోపిచంద్ దూకుడు..
### మరో యాక్షన్ డ్రామాకి రెడీ..!

టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నాడు. కెరీర్‌లో మరోసారి జోరు పెంచిన ఆయన, కొత్త కథలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం ఆయన దర్శకుడు సంకల్ప్ రెడ్డి తెరకెక్కిస్తున్న 'భరతవర్ష' చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా దృశ్యాలకు మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో గోపీచంద్ తన రూపాన్ని పూర్తిగా మార్చుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇదే సమయంలో, నూతన దర్శకుడు కుమార్ సాయి తో మరో చిత్రానికి కూడా ఆయన అంగీకరించారు. ఈ సినిమా చిత్రీకరణలో ఎక్కువ భాగం విదేశాల్లో జరగనుంది. సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక తాజాగా గోపీచంద్ తన జాబితాలో మరో యాక్షన్ కథను చేర్చాడు. ప్రముఖ స్టంట్ మాస్టర్ వెంకట్ ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నారు. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు సామ్ సీఎస్ సంగీతం అందించనున్నారు. పలువురు ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్టులో భాగమవుతున్నారు. ఈ కొత్త సినిమా ప్రారంభోత్సవం మే 3న హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరగనుంది. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. ప్రస్తుతం చేతిలో ఉన్న చిత్రాలను పూర్తి చేసిన తర్వాత, గోపీచంద్ ఈ కొత్త యాక్షన్ చిత్ర షూటింగ్‌లో పాల్గొననున్నారు.

## 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు అద్భుతం..
## ఆకట్టుకుంటున్న 'సింగ్ గీతం' టీజర్!




భారతీయ సినీ చరిత్రలో అద్భుత ప్రయోగాలు చేసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, 94 ఏళ్ల వయసులో మళ్ళీ మెగాఫోన్ పట్టి సరికొత్త మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా కీలక పాత్రలో నటించిన చిత్రం 'సింగ్ గీతం'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'కల్కి 2898 ఏడీ' దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. టీజర్ చూస్తుంటే ఒక వైవిధ్యమైన కథాంశంతో, సంగీత ప్రాధాన్యత ఉన్న చిత్రంగా ఇది కనిపిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ (డీఎస్పీ) ఈ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. జూన్ 11వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వయసులో కూడా ఆయనలోని ఉత్సాహం చూసి సినీ ప్రముఖులు మరియు అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

## తిరుపతి ఘటనపై రష్మీ ఆగ్రహం..
### ట్రోలింగ్‌పై గట్టి కౌంటర్ ఇచ్చిన జబర్దస్త్ యాంకరమ్మ



బుల్లితెర, వెండితెరపై తనదైన గుర్తింపు తెచ్చుకున్న రష్మీ గౌతమ్ మరోసారి జంతువులపై తనకున్న ప్రేమను చాటుకున్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తరచుగా స్పందించే రష్మీ, ముఖ్యంగా మూగజీవాల సంరక్షణ విషయంలో ఎప్పుడూ ముందుంటారు. తాజాగా తిరుపతిలో జరిగిన ఒక ఘటనపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో డీజిల్ కొరత సమస్యపై నిరసనల నేపథ్యంలో తిరుపతిలో ఒక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎద్దుల బండిపై ఆటోను, దానిపై కొంతమంది వ్యక్తులను ఎక్కించి ఎద్దులతో లాగించిన ఘటన జరిగింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, రష్మీ గౌతమ్ తీవ్రంగా స్పందించారు. నిరసన పేరుతో మూగజీవాలపై ఇంత భారం మోపడం క్రూరత్వమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇలాంటి చర్యలు చేసే వారు తమ కర్మ ఫలితాన్ని అనుభవిస్తారు" అంటూ ఘాటుగా హెచ్చరించారు. అలాగే ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రష్మీ వ్యాఖ్యలపై కొంతమంది సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. గతంలో ఆమె నటించిన సినిమాలను ప్రస్తావిస్తూ వ్యక్తిగత విమర్శలు చేశారు.

## ఫ్యాన్స్ దగ్గర ఎక్కువ డబ్బులు తీసుకోవడం తప్పు..
### టికెట్ రేట్లపై రవిబాబు సంచలన వ్యాఖ్యలు!



వైవిధ్యమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే దర్శకుడు రవిబాబు, సినిమా టికెట్ల ధరలు, ఫ్యాన్స్ షోల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వీయ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రేజర్ ఈ చిత్రం మే 08న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు రవిబాబు. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ డే ఫస్ట్ షోకి టాలీవుడ్‌లో టికెట్ రేట్లు పెంచడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సినిమా విడుదలైన మొదటి రోజు థియేటర్లకు వచ్చే ఫ్యాన్స్ దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయడం చాలా తప్పని తెలిపిన రవిబాబు మొదటి రోజు అభిమానులకు సినిమాను ఉచితంగా చూపించాలని అన్నారు. అభిమాన హీరో సినిమాను భుజాన వేసుకుని మోసేది వారే. అటువంటి వారిపై అదనపు భారం వేయడం సరికాదు అంటూ రవిబాబు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పెద్ద సినిమాల విడుదల సమయంలో టికెట్ ధరలు పెంచడం వల్ల సామాన్య అభిమానులు ఇబ్బంది పడుతున్నారని, దీనిని మార్చాలని ఆయన సూచించారు.



## హారర్ థ్రిల్లర్‌గా నవీన్ చంద్ర 'పోలీస్ కంప్లైంట్'

వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర వంటి ప్రతిభావంతులైన నటీనటుల కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రం 'పోలీస్ కంప్లైంట్' మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా హారర్ మరియు యాక్షన్ థ్రిల్లర్ అంశాల కలబోతగా రూపొందడం విశేషం. ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా చిత్ర బృందం ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను ఇచ్చింది. చిత్రంలో కీలక పాత్ర పోషించిన నటుడు కృష్ణసాయి పుట్టినరోజును పురస్కరించుకుని, దివంగత సూపర్ స్టార్ కృష్ణపై చిత్రీకరించిన ఒక ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. ఈ పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు సంజీవ్ మేగోటి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. 'చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే వైవిధ్యమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సాగుతూనే, ప్రేక్షకులకు వెన్నులో వణుకు పుట్టించే హారర్ ఎలిమెంట్స్ ఇందులో పుష్కలంగా ఉండబోతున్నాయి. గతంలో 'ఆదిపర్వం', 'రాఘవరెడ్డి', 'అఘోర' వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్న సంజీవ్ మేగోటి, ఈసారి పోలీస్ కంప్లైంట్ సినిమాతో మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రంలోని ప్రధాన ఆకర్షణ నటీనటుల ఎంపిక. వరలక్ష్మి శరత్‌కుమార్ తన పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో సరికొత్త షేడ్స్ చూపించనుండగా, వెర్సటైల్ హీరో నవీన్ చంద్ర ఒక విభిన్నమైన రోల్‌లో మెరవబోతున్నారు. వీరిద్దరి మధ్య సాగే డ్రామా సినిమాకు ప్రధాన బలంగా నిలవనుంది. కేవలం ప్రధాన జంట మాత్రమే కాకుండా, ఈ చిత్రంలో ఏకంగా 52 మంది సీనియర్ ఆర్టిస్టులు నటించడం విశేషం. రాగిణి ద్వివేది, ఆదిత్య ఓం, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్ వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. భారీ తారాగణం ఉండటం వల్ల సినిమాలోని ప్రతి సన్నివేశం చాలా గ్రాండ్‌గా, పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. సాంకేతిక పరంగా కూడా ఈ చిత్రం ఉన్నత ప్రమాణాలతో రూపొందింది. ముగ్గురు సంగీత దర్శకులు ఆరోహణ సుధీంద్ర, సంజీవ్ మేగోటి మరియు సుధాకర్ మారియో ఈ చిత్రానికి బాణీలు సమకూర్చగా, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాధ్యతను స్వయంగా దర్శకుడే తీసుకున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967